# త పో వ న ము

( కుమార సంభవమునకుఁ దెనుఁగు సేఁత )

## పద్య కావ్యము

48805



గ్రంథకర్త :

'కవిమిత్ర' 'కవితా విశారద' 'కవిపతంగ'

లేళ్ళ వేంకట రామారావు

శ్రీ

# తపోవనము

( కుమార సంభవమునకుఁ దెలుఁగుసేఁత )

పద్య కావ్యము



— గ్రంథకర్త —

"కవితా విశారద" "కవిమిత్ర" "కవివతంస"


## తేళ్ల వేంకట రామారావు

భీమావారి వీధి, బాపట్ల



**1994**

సర్వస్వామ్యములు
గ్రంథకర్తవి

శ్రీ భావనామ సం॥ - కార్తికము
నవంబరు - 1994
ప్రతులు 1000

ఈ కావ్యము "శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానమువారి
ఆర్థిక సహాయముతో ముద్రింపబడినది"

**"This book is published with the financial Assistence of Tirumala Tirupati Devastanams under their Scheme Aid to Publish Religious Books"**

మూల్యము రు ***10-00***

ముద్రణ
శ్రీ సాయిరాం ప్రింటర్స్
జి. బి. సి రోడ్, బాపట్ల.

# దొడ్డవేల్పు

ఆమంత్రణము సేయ నాదరించెడివాఁడు
వడ్డికాసులవాఁడు దొడ్డవేల్పు!
ప్రిదిలిన డెందాలు గిలియఁజూచెడివాఁడు
వడ్డికాసులవాఁడు దొడ్డవేల్పు!
కోరికోరకమున్నె కుతుక మిచ్చెడివాఁడు
వడ్డికాసులవాఁడు దొడ్డవేల్పు!
తన మూపులేకయు కనికరించెడివాఁడు
వడ్డికాసులవాఁడు దొడ్డవేల్పు!
ఫలము పుష్పము తోయము లొలయుచుండు
భక్తబృందముఁ బ్రోచెడి భాగ్యమూర్తి!
ఇలను బేర్గాంచి యింటింట నిరవుకొన్న
వడ్డికాసులవాఁడౌర దొడ్డవేల్పు!

నీ మోము వెలుఁగులో నిగ్గుఁదేలినవాఁడు
సర్వసర్వంసహా చక్రమేలు!
నీ పల్కుతీపిలో నిల్చియెక్కుడివాఁడు
మకరంద మానఁగ మానఁబోనును!
నీ సత్క్రియలకు నేస్తమిచ్చెడివాఁడు
సర్వమేకముగాఁగ సంచరించు!
నీ కూర్పుప్రేమకు నియతిపైఁ గనువాఁడు
భక్తబాంధవమునఁ బ్రాకులాఁడు!
ఎఱిఁగి యెఱిఁగి నిన్ను నెమకి యెఱుఁగకున్న
వానికేగతిపట్టునో! పలుకుమయ్య!
శ్రీ తిరుమలేశ! బృహదాంధ్ర విద్విలాస!
విమలగుణనివేశ! మహిత వేంకటేశ!

...ESWARA
...
ACC No 48805
...
TIRUPATI

తియ్యని భావము న్గలిఁగి
తీర్చిన శయ్యావిలాస పక్షులం
జయ్యన నర్థముల్వలుక
సాగిన లాలితశబ్దపాద పు
న్నెయ్యపు టర్థపుష్టికి జ
నించు విధంబునఁ గైతఁగూర్చు నే
యయ్యలు మెచ్చుకుంద్రు రుచి
రాత్మ కలాన్విత కావ్యజాలముల్



గ్రంథకర్త :

'కవిమిత్ర' 'కవితా విశారద' 'కవిపతంగ'

తేళ్ళ వేంకట రామారావు

# గురుదేవులు

శతావధాని - శ్రీ వేలూరి శివరామశాస్త్రిగారు

అభినవ తిక్కన - శ్రీ తుమ్మల సీతారామమూర్తిగారు

సాహిత్యరత్న - శ్రీ ఆతుల కోటయ్యగారు

— వీరికి మన్న మోవాక శతము.

ఇయ్యది ప్రజాయుగముగద !

తియ్యని భావమునఁ గృతులు తీర్పఁగవలయున్

ఎయ్యది తోడవగు జాతికి

నయ్యది సముకూర్పుటుచితమయ్యయి మొదలన్

# ము న్నుం డి

మహాకవి కాళిదాసు రచించిన శ్రీ కుమార సంభవము కావ్యమారా శ్వాసములుగల దానిని ఆధారముగా నెన్నుకొని "తపోవనము" నామాంతరమున నా యీ రచించిన కావ్యమును తెలుఁగు సేఁతలోఁ గొంత కల్పనా ప్రక్రియఁజేయక తప్పినది కాదు. అందున ప్రథమాశ్వాసములో నారదమహర్షి ఆగమనమును గల్పించి కుమారస్వామికి కథాక్రమమును వానికిఁ దెలియఁజేయుటఁగొంతఁ జేర్చితిని. అందున నారద మహర్షి ఆదిలో నిట్లని వచించెను—

" చీకటి లోకముల్గలుగఁ
జేసిన తారకుఁడంతమొందఁగా
మూకలుగిట్టి వానిని స
మూలముగా హతమార్చినట్టి సు
శ్రీకరమూర్తిఁ గాంచ మదిఁ
జెందిన వేడ్కగు ముల్కొనంగ నే
నాకమునుండి వచ్చితిని,
నాయక వర్య ! వచింతుఁ దత్కథన్ ! "

అనుటయు నందలి కథాగమనంబు విన్నవించుటయుఁ గల్గినది షష్ఠాశ్వాసమందుఁ గుమారస్వామి ఉద్భవించుటయుఁ దదాది వేడుకలు గొంతగా వర్ణించితిని చదువరులకీ నా ప్రయత్నపుఁ గల్పితమును, నా సాహసమును మన్నింతురుగాత మనియ నా వేడికోలు.

— గ్రంథకర్త

# విషయ సూచిక


ప్రథమాశ్వాసము

1 కృత్యాది 1

2 కథాప్రారంభము 7

3. నారదుఁడు కుమారస్వామికిఁ బార్వతీ జనన వృత్తాంతంబెఱింగించుట 9

4. పార్వతీదేవి పుట్టుట - పెరిఁగి యాటలాడుట 13

5 తండ్రి హిమవంతుఁడు పార్వతీదేవిని శంకరదేవునకు సేవలుసేయ నియమించుట 17

ద్వితీయాశ్వాసము

6 తారకుఁడు దేవతల మీఁదకు దండెత్తుట 20

తృతీయాశ్వాసము

7 ఇంద్రునాజ్ఞ మన్మథుఁడు పరిపాలించుట 26

చతుర్థాశ్వాసము

8 రతీదేవి భర్తృ మరణంబుఁగాంచి విలపించుట 33

పంచమాశ్వాసము

9 పార్వతీదేవి శివునిగూర్చి తపస్సుచేయుట 47

10. శంకరుఁడు పార్వతీదేవికిఁ బ్రత్యక్షమగుట 52

షష్ఠాశ్వాసము

11 శంకరుఁడు ఋషిమండలమును హిమాచల రాజును దర్శింపుమని చెప్పుట 61

12. శ్రీ కుమారస్వామి జననము - అంబరి వేడుకలు 64

13. శృతి ఫలము 68

# అభినందన

— డా॥ ప్రసాదరాయ కులపతి
శ్రీనాథ పీఠ నిర్వహణాధ్యక్షులు
ప్రిన్సిపల్, హిందూ కాలేజి
గుంటూరు - 522 003

శ్రీ లేళ్ళ వేంకటరామరావుగారు ప్రతిభా సంపన్నులైన కవివర్యులు. వీరికి కవితావిశారద, కవిమిత్ర, కవివతంస మొదలైన బిరుదములు కలవు. వీరి కవిత్వమును చదివిన తరువాత ఆ బిరుదములు సార్థకములు, ఉచితములు అన్న నమ్మకము కలిగినది. పద్య కవిత్వమునకు సమాజములో ఆదరము తగ్గినదని కొందరు బాధపడు సమయమున రామారావుగారివంటి సంప్రదాయ బద్ధులు దాని వన్నెచిన్నెలను పెంపొందించి ప్రచారము చేయుటకు తమ శక్తి వంచన లేకుండ కృషిచేయుట ముదావహము.

వీరి కవిత్వములో మొదలుపెట్టిన చదివించెడి శక్తియున్నది. ఆకర్షించెడి ధార ఉన్నది. ఛందస్సులను నాట్యముచేయించెడి ప్రాభవము ఉన్నది. ప్రజ్ఞా సమున్మీలితమైన భావుకత ఉన్నది. ఇన్ని మంచి గుణములుగల కవితకు స్రష్ట రామారావుగారు.

ఈ తపోవనము కుమార సంభవమునకు తెలుగుసేతయని వీరు వ్రాసికొన్నారు. ఒకభాషలో మహాకవులైన వారిరచనలు ఎంత గొప్పవారను వాదము చేసినను మరొకభాషలో అదిపరిపూర్ణత్వము సంతరించుకొనుట కష్టము. ఒక వేళ సాధించినను సాధించితిరని విమర్శకులచే అనిపించుకొనుట కష్టము. అదిగాక అనువాదము అనేక విధములు. శబ్దానువాదము, అర్థానువాదము,

భావానువాదము మొదలగునవి. ఇది స్వేచ్ఛానువాదము కనుక కాళిదాస మహాకవి శ్లోకములలోని విశేషములన్నియు వచ్చినవా లేదా అని చూడక, పద్యములు రమణీయముగా ఉన్నవా లేదా అని చూచుట సందర్భోచితము.

అనువాదములో రామారావుగారు చూపినశ్రద్ధ, భక్తి, కాళిదాస కవితాభిమానము పదపదమున మనకు కనిపించును. కమనీయమైన కవితగల కావ్యము రచించిన రచయితను మనసార అభినందించుచున్నాను. గురుభక్తి, దైవభక్తి, ప్రాచీనకవి భక్తిగల ఈ కవివరుని రచనారీతిని పాఠకులు తప్పక అనందించగలరని నా విశ్వాసము.

భద్రమస్తు!

— ० —

# " శత సహస్ర వందనాలు! "

'మధురకవి' 'సభాసమ్రాట్'
డా॥ కె.వి.యస్. ఆచార్య
రీడర్ & హెడ్
హిందీ విభాగము, ఆర్ట్సు కాలేజి
మరియు
కార్యదర్శి, 'కళాభారతి' బాపట్ల

శ్రీరాముని పదనా యుగళి
సేవనమున పులకరించి.
శారదాంబ మృదుపద మం
జీరములను పలుకరించి

శ్రీ తుమ్మల మహాకవికి
శిష్యునిగా మహిరహించి
సంస్కృతాంధ్ర భాషలలో
సమ్యక్ పాండితి గడించి

హృద్యమైన రీతిని, బహు
పద్య మాలికలు రచించి
ఆంధ్ర సరస్వతికి, అక్ష
రాంజలులను సమర్పించి

సన్నుతులను బడసినట్టి
సత్కవి యీ 'కవి మిత్రుడు'
సుందరమగు కవితల కలి
వందనీయు డగు పాత్రుడు !

పలుకు గుండె తలుపు తట్ట
గల 'కవితా విశారదుడు'
రాణ కెక్కినట్టి లేళ్ళ
రామరాయ కవిచంద్రుడు!

'కవి వతంసు' డాతని నవ
కావ్యమైన "తపోవనము"
అమర కాళిదాస కృతికి
అందమైన అనువాదము!

దివ్యమైన ప్రణయకథకు
భవ్యమైన ప్రతిరూపము
తెలుగు కావ్య గేహాళికే
వెలుగు నిచ్చుమణి దీపము!

అలరించే భావాలకు
నిలయమైన యీ పాత్రము
కమ్మని కల్పనలతోడ
కదిలించును ప్రతి చిత్తము!

అతులితమగు మీ ప్రతిభకు
శత సహస్ర వందనాలు!
అందుకోండి డెందమొసగు
అభినందన చందనాలు!!

—: o :—

# రస పరిమళం

"సాహితీ వాచస్పతి"
మొవ్వ వృషాద్రిపతి
ఆంధ్రోపన్యాసకులు-రేపల్లె

నిర్మల కవితాధారాపద్ధి - సముచితమృదుమధురశబ్దప్రయోగం - గభీర భావవైశిత్యం సంగమించిన త్రివేణీ సంగమం 'తపోవన' కావ్యం. కవి సుప్రసిద్ధుడు ఆంధ్ర ప్రతిష్ఠలైన కవిత్రయానికి అనుంగు శిష్యుడు అనేక సభాసంలబ్ధ విరుదనామ విరాజితుడు శ్రీమాన్ లేళ్ళ వేంకట రామారావుగారు. ఈ కవీంద్రులు నాకు కవితాపరంగా చిరపరిచితులు కాని యింతవరకు దర్శించే అవకాశం కలుగలేదు.

కావ్యానికి పేరు పెట్టటంలోనే కవి గడుసుదనం ప్రదర్శించారు 'తపోవన' మనగానే ఇది పరమ పవిత్ర సత్త్వగుణ ప్రధానులైన మునీశ్వరులకు సంబంధించిన కథ అనిపిస్తుంది. కాని ఇందలి ఇతివృత్తం కుమార సంభవగాథ శివుడు మునీశ్వరేశ్వరుడు పరమ తపోనిధి. పార్వతీదేవికూడా మహాతపస్విని. వారిద్దరు ఈ కావ్యానికి నాయికా నాయకులు ఇది పార్వతీ పరమేశ్వరులకు సంబంధించిన ఇతివృత్తమనే విషయం వ్యంగ్య మర్యాదా విలసితంగా వ్యక్తంచేయబడింది ఎంతయినా ధ్వని సిద్ధాంతకారుడైన ఆనందవర్ధనుని ఒంట బట్టించుకొన్నవారు కదా!

"కవీనాం కవిః - గురూణాం గురుః" అనే ప్రఖ్యాతికి తావలమైన మహా కవి కాళిదాసకృతి కుమార సంభవం దాని ననువదించటం కత్తిమీద సాము వంటిది, స్వకపోల కల్పనలతో స్వయంగా కావ్యం వ్రాయుట అనువాదం కంటే సులభతరం ఎంత సమర్థుడైన పండితకవి ఐనా, మూల శ్లోకంలోని భావాన్ని యథాతథంగా రాబట్టలేడు ఏ భాషాలక్షణం ఆ భాషకు ఉంటుంది కవిత్రయంకూడా శ్రీ మహాభారతాన్ని తెనిగించేటప్పుడు యథా మూలాను

వాదం చేయలేదు మూలంలో లేని సొబగులెన్నో తెచ్చిపెట్టారు కొన్ని చోట్ల కథను పెంచారు కొన్నిచోట్ల కుదించారు ఈ కావ్య రచనలో ఈ కవికూడా అదేమార్గాన్ని అనుసరించారు

ఈ కావ్యంలో కుమార సంభవకథ క్లిప్తసుందరంగా అభివర్ణితమైంది కథ చెప్పే నేర్పు కవికి వెన్నతో పెట్టిన విద్య కొన్నిచోట్ల కాళిదాస మహాకవి కుమార సంభవంలో లేని చాలా విపులమైన వర్ణనలు దీర్ఘంగా కావించినాడు మూలంలో లేని నారదపాత్రను సృజించి ఆయనతో కథచెప్పించాడు ఎవరికి? కావ్యంలో ముందు పుట్టబోయే వానికి అంటే ఈ కావ్య మెవ్వరికి జన్మనీయ పోతున్నదో ఆయనకు షణ్ముఖునకు అని పిండితార్థం ఇది ఒక మనోజ్ఞ భావశిల్పం నారదునితో కథ చెప్పించటం సముచితం నారదుడంటే 'జ్ఞానమునిచ్చువాడు" అనీ- 'అజ్ఞానము నశింపజేయు వాడు" అనీ రెండర్థా లున్నాయి జ్ఞానియైనవాడు చెప్పినదానికే విలువ ఎక్కువ ప్రపంచానికి ఆది కావ్యమైన శ్రీ మద్రామాయణ మహా కావ్యంలో తొలుదొల్త వాల్మీకి మహర్షికి రాముని గుణగణాలను గురించి వివరించిన వాడు నారదుడు అట్టి వానితో కథచెప్పించటంవల్ల కావ్య శోభ యినుమడించింది

ఈ మహాకవి మహా సంస్కారి. 'తపోవనం' ప్రబంధం. పూర్వ ప్రబంధకర్తలు "కుకవి నింద"ను ప్రత్యేకాంశంగా అభివర్ణించారు కాని యీయన

"కుకవినింద సేయుటకంటె సుకవిచంద్రు
ఘనతఁ బొగడుట మిక్కిలి కలిమి మిన్న
గాఁదలంచుటురవు కాదె? కవులుకాని
మరి రవులుకాని సృష్టిని మురుఁగు వడరు"

అని ఘోషించి తన సంస్కార దృష్టిని నిరూపించు కొన్నారు జాషువా మహాకవి "కవినిగన్న తల్లి గర్భంబు ధన్యంబు- కృతిని గొన్నవాడు మృతుడుగాడు" అని ఎంతోరమ్యంగా చెప్పిన భావాన్ని యీ కవి ఎంత సుకుమార సుందరంగా చెప్పాడో గమనించండి 'సృష్టి' అంటే వేయ

బడింది చేయబడింది చెప్పరూ నశించేదే. సృష్టి అంతా నశించినా కవులు నశించరనే సత్యం వ్యక్తంచేశారు "కవులుగాని తురిరవులుగాని" అనటంలో కవి సూర్యునితో సమానుడని వ్యంగ్యం సూర్యుడు లోకంలోని తమస్సును పారద్రోలి కాంతిని ప్రసాదిస్తాడు కవి అజ్ఞాన తిమిరాన్ని పారద్రోలి జ్ఞాన తేజస్సు ప్రసాదిస్తాడని ఈ కవి ప్రతిపాదన. ఈ కవిగారికి "ఉత్తేజకమైన కావ్యంబొందు వ్రాయ వేడుకమై బుద్ధియొదమదు శ్రీ కుమార సంభవ కావ్యంబు నాతలపున మెఱయ తలపంకించి, యొడుగఁజచి యద్దాని తెలుగుసేత కుపక్రమించి" అని చెప్పటంలో కాళిదాస కృతి ఎంతటిదో, దానిని అనువదించట మెంత కష్టసాధ్యమో సూచ్యం గావించారు

'అస్త్యుత్తరాస్యాం' అని కాళిదాస మహాకవి కుమార సంభవం ప్రారంభించాడు ఈయన దానినే ఎత్తుకొని "ఉత్తర దిక్కుగా నొకడు" అని ప్రారంభించటం ఔచిత్య భరితం "హిమాలయోనామ నగాధిరాజః" అనేదానిని "అత్యుత్తమ దేశమై వెలుగుచుండె హిమాలయమన్న పేరుసన్" అని అనువదించాడు అంటే మక్కికి మక్కి కాకుండా కవి స్వాతంత్ర్యం వహించారనటాని కితర సాక్ష్య మవసరం లేదు

కథా సందర్భానుసారంగా మధ్యమధ్య కవితాగుణాలను ప్రవేశపెట్టటం, మహాకవుల మార్గం ఈ కవి పార్వతీదేవి బాల్యం వర్ణిస్తూ "ఒకపోఁ గేవల కల్పనా కథల కోహో! యంచు నూకొంచు తీవికవాల్గమ్మున హాయుగప్పు" అంటారు చిన్నపిల్లలు కథలు చెప్పుకొంటుంటారు వాటికి తల - తోక ఉండవు" ఐనా ఆనందంతో ఎదుటివారు ఊఁ కొడుతూ వింటుంటారు ఆ కథలన్నీ కల్పితాలే దీని నాధారం చేసికొని కవి "కేవల కల్పనా కథలోహో అన్పిస్తాయని, అవి వికసించిన బుద్ధి పద్మాన్ని అందంతో కప్పుతా"యని చెప్పి కేవల కల్పనా కథలకు సాహిత్యరంగంలో పెద్దపీట వేశారు

కవులు కొన్నిసార్లు అలవోకగా చేసిన శబ్ద ప్రయోగాలు, కావ్యార్థ సూచికాలై ఎంతో సొంపు నింపుతాయి ఇంద్రుడు మన్మథుని పిలిపించి శంకరుని తపోవిఘ్నం కలిగించవలసిందిగా ఆజ్ఞాపిస్తాడు

"ధీరత శక్తిసానతి మదిందలపోసి యనంగు డేపునన్"

అన్నప్పుడింకా మన్మథుడనంగుడు కాలేదు కాని కాబోతున్నాడనే విషయం సూచన ప్రాయంగా గ్రహించి పాఠకుడ పొందానందతుందిలు డౌతాడు

అన్య దేశ్య పదాలు తెలుగులో సంయమనం పొందేటట్లు ప్రయోగించటానికెంతో నేర్పు కావాలి. "వచ్చిన వజీరుండనంగనిఁ జూచి" అన్నచోట వజీరనేపదం తెల్గుతో పాలలో నీళ్ళవలె కలిసి పోయింది

లోకోక్తులు - జాతీయాలు - పలుకుబడులు ఈ కావ్య సౌందర్యాన్ని యినుమడింప జేశాయి

"సిసుఁ బట్టఁగ పగ్గము లేదు సృష్టికిన్" "పండువహోలు కాపురము" "బావురుమంచు బొక్కె" "పచ్చని కాపురమ్మునకుఁ దల్మరు నీళలఁ దోడితీవు" "పత్తికి రెండు వైపులను గల్గెడువాఁడు" "కొంగును నామె కొంగుముడి గూర్చగనెంచి"- "కంటము లెత్తి ప్రేలు" "సిస్పోక యింటివానిచేయు" వంటి ప్రయోగాలిందు కోకొల్లలు

చక్కని తెనుగుపదాల కూర్పు హృదయంగమం గావిస్తుంది "వేదను మ్రింగి లోకములు వేప్పతకుండఁగఁగాచు మండెడిన్" ఇక్కడ చేదు అన్న శబ్దం హాలాహల మనే అర్థంలో వాడడం చక్కనిస్ఫూర్తి కలిగించింది

"ఎక్కెను పద్మజుండు తన శిల్పపు చాతురి పార్వతీ పతిన్"

"కాముడు లేనినాడు సురకామిను లెల్లరునేయి లోకముల్
ప్రాముకొనంగ నేగవలె?"

ఇందు "ప్రాముకొనంగ నేగవలె" అనే ప్రయోగం పాఠకునకు మనోహరార్థ స్ఫురణ కలిగిస్తుంది. ఈ భావం అన్య పదాలెన్ని ప్రయోగించినా రాదు

"నమ్మిన జీవితేశ్వరుడు నల్గురిమధ్యకు రాగలంగుటల్" ఇందులోని నలుగురి మధ్యకు రాగలుగుట భావనిర్భర ప్రయోగం.

నీతివేరు ధర్మంవేరు కాని లోకం ఈ రెండింటిని పర్యాయపదాలుగా వాడుతుంటుంది నీతి సామాజిక నియమాన్నిబట్టి- కాలాన్నిబట్టి మారుతుంటుంది ధర్మం సార్వకాలికం, సార్వజనీనం, సార్వదేశికం. ఇదిమారదు ఆ సూక్ష్మ భేదాన్ని కవి ఎంత సుందరంగా వ్యక్తం చేశాడో గమనించదగింది

"చక్కని మేని సౌష్ఠవముఁ జెందిన నైతిక ధర్మరూపము" అని ప్రయోగించటం ఔచిత్య భరితం "

ఈయన పద్యం విడివిన బాణంలా - గట్టు లొరసుకొని ప్రవహించే గంభీరనదిలా సాగుతుంది.

"అవేశమ్మొక బాణమై కవియ లోకారాధనా దేవునిన్
భావా ధీనముఁదప్పి దూషణ వచోవాగ్జాలముం జేసితిన్
సేవా కృత్యములెల్లమాని పలవించెన్ నామనంబేలొకో
రావే దైవము' కావవే యనుచు నిర్వ్యాపారపారీణయై

ఇన్ని ఉత్తమ లక్షణాలు కలిగిన ఈ సుధా తరంగిణిలో "అనేక కోట్క్యులు" "ప్రలాపమాటలు" "సఖైక్యత" వంటి ప్రయోగాలు పానకంలో పుడకలా అడ్డు తగులుతాయిగాని, అవి రససిద్ధి కాటంకాలు కావు

ఈ కవి పద్యరచనలో సిద్ధహస్తుడు కావున ఈ కవి కలంనుండి భవిష్యత్తులో ఉత్తమోత్తమ కావ్యాలు రాగలవని ఆశించటం అత్యాశకాదు

— ० —

# సుమాంజలి

రచన
**నెమ్మాని సీతారామయ్య**
ఆంధ్రశాఖాధ్యక్షులు
బాపట్ల

శ్రీ లేళ్ళ వేంకట రామారాయ కవిగారు కవిమిత్రులు- కవివతంసులు- కవితా విశారదులు వీరి జన్మస్థలము బాపట్ల విద్యాబుద్ధులు నేర్చిన టిక్కడే! బాల్యము నుండి జనకుల ప్రోత్సాహము, తన రచనా వ్యాసంగమునకు తోడైనది. చిన్ననాడె చిట్టిపొట్టి పద్యములు వ్రాయుట ప్రారంభమైనది మెల్ల మెల్లగా ప్రారంభమైన ఆ కవితాస్రోతస్విని నేటి మహాకావ్య ప్రవాహమునకు నాందియైనది ఉద్యోగ విరమణానంతరమే వీరి పరిచయ భాగ్యము కల్గినది. వీరి పద్యరచనావైదుష్యమునకు ఆశ్చర్యచకితుడ కాక తప్పలేదు ఎందుకనగా వీరి వృత్తి వేఱు ప్రవృత్తి వేఱు ఇది వీరి పూర్వపుణ్యమనక తప్పదు సామాన్యముగా సంక్రాంతికి - ఉగాదికి కలమును కదిలించే కవులు చాలమంది యుందురు. అట్లుగాక నిరంతర కవితా కళాసృష్టి చేయువారు తక్కువగా నుందురు శ్రీ రామారాయకవి దైవస్తుతులను, క్షేత్రవైభవములను, కవి ప్రశంసలను ఖండకృతులుగా రచించుటే కాక ధర్మచక్రమువంటి కావ్యమును రచించి ప్రకటించిరి. ఒకప్పుడది విద్యార్థులకు పఠనీయ గ్రంథముకూడ అగుట వీరి యదృష్టము ఈకావ్యము బౌద్ధధర్మమును లలిత మనోహరముగ అందించిన సువర్ణ కలశము

ఇక ప్రస్తుత కావ్యము తపోవనము ఇది వీరి కవితా తపః ఫలము కాళిదాసుని కుమార సంభవమునకు తెనుఁగుసేత కాని యథానువాదము కాదు. కాళిదాసుని కథ ఆధారముగ, స్వతంత్రముగ రచించిన కావ్యము ఒకప్పుడు మూలము కన్న అనువాదమే మేలనిపించవచ్చును ఆంధ్ర భాషలో కవిత్రయ భారత మట్టిది ఈ విభాగమున పోతన్నగారి భాగవతము

కూడ వేరును. అనువాదమున అందమును గూర్చుట ఎట్లుండుననగా మామూలు ముఖము ఛాయా చిత్రమున అందము గొల్పినట్లు. పౌరాణిక గాధలను నేటి తరమునకు రుచించునట్లు వ్రాయుట సామాన్యము కాదు కాబట్టియే వీరు

"ఇయ్యది ప్రబంధయుగముగద
తియ్యని భావమున కృతులు తీర్పగవలయున్
ఎయ్యది లోకవగు జాతికి
నయ్యది — సమకూర్పు టుచితమని" తీర్మానించి కొన్నారు

అందులకే సుదీర్ఘమైన అత్యుక్తులతోడి వర్ణనలను పరిహరించినారు. కథను కూడ అతివిస్తృతము కాకుండ కాపాడినారు. కాని, పద్యవిధముల ప్రాచీన కావ్యరచనా ధోరణిని పాటించుట ఇందలి అద్భుత విషయము. కావ్యమును శ్రీకారముతో ప్రారంభించి, ఇష్టదేవతాస్తుతి - గురుస్తుతి- కవిపుంగవుల నమస్కృతి కుకవి నిరాకృతి - ఇత్యాదిగా రచించుట ప్రాచీన మహాకవుల పట్టుబడి. ఆశ్వాస- అద్యంత పద్యరచన, ఫలశ్రుతి-తుది కృతికర్తృ ప్రశంస మొదలైనవి చేర్చుట వీరికిగల కావ్య కళాశిల్ప దృష్టికి నిదర్శనము. ఈ తపోవనమున మనము దర్శించి, తరించదగిన అంశములు ప్రధానముగ రెండు గలవు. 1) రతీ విలాపము 2) పార్వతి తపస్సు ఈ రెండు ఘట్టములు వీరి కవితా పాటవమునకు మచ్చుతునకలు

"రావే దైవము! కావవే యనుచు నిశ్చేష్టపార వారిణయై"

అని విలపించు రతి మనకు పోతన్నగారి గజేంద్రమోక్ష ఘట్టమును తలపించుచున్నది

"కాముడు లేనినాడు సురకామిను లెల్లరు నేయె లోకముల్
ప్రేమనుకొనంగ నేగవలె?" వంటి చమత్కార రచన మిందున్నది

"వివేక యగ్నిగోళమువు
భర్తవు, హర్తవు, కర్తవీవెగా"

వంటి భక్తి పారవశ్యమును గలిగించు పట్టుగల రచన మిందున్నది. పార్వతి తపస్సుకూడ అత్యుక్తులతో వర్ణింపలేదు సుకుమారియైన రాజకుమారి పంచాగ్ని మధ్యమున తపస్సుచేసి భక్తవశంకరు శంకరుని చేపట్టినది అదృష్టమన్న ఇట్లుండును ఉదాహరణములీయ దలంచుకొన్నచో కుప్పలు తెప్పలు ఆ సాహసమునకు బూనుకొనక ఒకటి రెండు వాక్యములతో ముగింతును ధారాశుద్ధి కలిగిన పద్యరచన చేయుటలో సిద్ధహస్తులు వీరు కవితా శిల్పమునకు ఇది ప్రధానధర్మము సూక్తులు, లోకోక్తులు గూర్చుట వ్యుత్పత్తి ధర్మము, ఇవి ఇందు కోకొల్లలు "కామక" వంటి మాండలిక ప్రయోగములుండుట కవియొక్క మనోధర్మము ఇట్టి సర్వాంగసుందరమైన కావ్యము లెన్నియో ఈ కవి లేఖిని నుండి మనము ఆశింపవలసియున్నవి. వెలుగుచూడ వలసిన రచన లెన్నియో సిద్ధముగా నున్నవి

"నిరాశ్రయా న శోభన్తే కవితా, వనితా, లతా"

అన్నట్లు ఆశ్రయము లేక కవిత రాణింపదు! అట్లని తన రచనా సామర్థ్యమును దాచుకొనరాదు అనంతమైన కాలమున, విపులమైన పృథ్వియందు ఒక్కగా నొక్కడైన రసపిపాసువు ఉండకపోడు ఆ ఒక్కడు చదివి ఆనందించినను కావ్యము చరితార్థ మగును పెద్దలైన శ్రీ రామారాయకవి గారికి నా యందున్న అభిమానమునకు, ఆదరమునకు ఆనందించుచు అభివందన శతము లర్పించుచు, వారిపై నాకుగల భక్తిభావము నిట్లు వెల్లడించుచున్నాను—

ఆకుల కోటయ్య శ్రీకారముంజుట్టి
　　పద్యవిద్యకు మంచిపట్టుఁ జూప!
తుమ్మలవారెంతొ దోయిలిఁ బట్టించి
　　తేటతెనుఁగుఁ దీపిఁదీర్చి పలుక!

వేలూరి శివరామ విద్వాంసుఁ డెన్నఁగా
పరప సాహిత్యపుఁ జవులు చూప!
ఏ పూర్వపుణ్యమో యీజన్మ ఫలితమై
కవితా కళాస్రష్ట ఘనతఁగాంచి
కావ్య పుత్రికల్ వడసిన కవివరేణ్య!
శేశ్ల రామరాయ! యెదురు లేరు నీకు
విమల కవితా ప్రపంచ కవీంద్రకోటి!
కల్లకాదిది సత్యమ్ము కవివతంస!

పల్కినా శబ్దంబు పర్వెత్తు నర్థంబు
పాలపై మీగడ పర్వువటుల
పద్యంబు వ్రాసెనా హృద్యానవద్యమై!
వీను మిగిలి పల్కు వెన్నెలటుల?
భావముంతో చెవా పయిఁగిడు పద్యంబు
పావన గంగయై పాఱువటుల!
గంటితోఁ జూచెనా కవితా సుధను జిల్కు
పూవు తావిని జిమ్ము పోకడటుల!
గావ్యమల్లెడి దిట్ట యీ కవివతంసు
శేశ్ల వంశాబ్ధి చంద్రుఁ! డేనోళ్లఁ బొగడఁ
దరము కాదన్న వేరొండు తలఁపనావె!
ప్రణతు లర్పింతు శ్రీరామ రాయకవికి!

— o —

# కైమోడ్పులు!

కవికుల గురువైన కాళిదాస మహాకవి రచించిన అపూర్వ కావ్యాలలో "కుమార సంభవం" ఒకటి. భావపరమైన శైలితకు, భాషా గతమైన పరిమార్జనకు ఆ కావ్యం నికషోపలం. సంస్కృత భాషను అధ్యయనం చేసిన తొలిరోజులలోనే నాలో ఆ కావ్యాన్ని అనువదించాలనే కోరిక యీరిక లెత్తింది. ఇన్నాళ్ళకు ఆ కల ఫలించి "తపోవన" మనే యీ కావ్యము మీ ముందుకు వస్తున్నది. ఈ సందర్భంగా ఈ కావ్య రమణి నెన్నుదుట అభిప్రాయ తిలకాన్ని అందంగా తీర్చిదిద్దిన పుంభావ సరస్వతులు **డా॥ ప్రసాదరాయకులపతిగారికి—**

కావ్యాన్ని సాలంకషంగా చదివి అభినందన చందనాల్ని అందించిన **సాహితీ వాచస్పతి శ్రీ మొవ్వ వృషాద్రిపతిగారికి—**

పరిచయమైననాటి నుండి నా కవితా వ్యాసంగాన్ని ప్రోత్సహిస్తూ, సభలద్వారా పదిమందికి వినిపించే సదవకాశాన్ని కల్గిస్తూ, ఆవరించిన స్తబ్ధతను తొలగిస్తూ, ఉత్సాహాన్ని కలిగిస్తున్న ఆత్మీయులు ఆప్తమిత్రులు, మధురకవి, సరసమ్రాట్ **డా॥ కె వి యస్. ఆచార్యగారికి—**

బాపట్ల ఆర్ట్సు కళాశాలలో ఆంధ్ర విభాగానికి అధ్యక్షులుగా పనిజేస్తూ నా కావ్యాలన్నింటినీ ఆసక్తితో పఠించి తమ సాధువాదాలను తెలియజేస్తూ, యీ కావ్యముపై తమ హృదయ స్పందనను అభిమానంతో అక్షర రూపంలో ఆవిష్కరించిన **శ్రీ నెమ్మాని సీతారామయ్యగారికి—**

పుస్తక ప్రచురణకు అడిగిన వెంటనే ఆర్థిక సహాయాన్ని అందజేసిన **తిరుమల తిరుపతి దేవస్థానం వారికి—**

ప్రేరణ నిచ్చిన **డా॥ యస్.వి. చలపతిరావుగారికి—**

సకాలంలో చక్కగా ముద్రించియిచ్చిన **శ్రీ సాయిరాం ప్రింటర్సుకు—**

**యివే నా కైమోడ్పులు ॥**

**— లేళ్ళ వేంకట రామారావు**

శ్రీ హయగ్రీవాయనమః

# తపోవనము

## ప్రథమాశ్వాసము

### కృత్యాది

—: o :—

శ్రీవల్లీ ప్రణయాంక భాగ్య విభవ
శ్రీమంజు మంజీర ర
త్నావిర్భూత వినోద బింబ ఫలకా
నందాత్మ సంకీర్ణ రా
గాదిత్యాప మనోవికాస మృదుస
త్యాసంత హేలాస్మృతిం
దేవస్సేరు కుమార భద్రుఁడొసఁగున్
క్షేమంబులే వేళలున్.

కాముని సిల్పు ధాత్రికి వి
కాసము పెందఁగ జీవరాసులన్
గోమునఁబ్రోచు భద్రగుణ
కోవిదకీర్తి! కుమారమూర్తి! మా
క్షేమము లెల్లఁదీర్చుత! వి
శేషఫలంబగు సిద్ధికై శుభా
కాముల మమ్ముఁ బ్రోచుత!
సుఖాల పరంపరలందుఁ జేర్చుతన్!

లేళ్ళ వేంకట రామారావు

ధరణీ చక్రము నేలుమా! ప్రజలు వి
ద్యానంద సంయుక్తులై
చిర సౌఖ్యావహ పూతనై జనుగుణ
శ్రీఫుల్ల నేత్రాబ్జ సుం
దరకాంతి ద్విగుణీకృతాన్య విభృతో
త్సాహ ప్రభాసాత్మ భా
స్కరులై వెల్గఁగఁ బార్వతీ తనయ! స
త్కారుణ్య మూర్తీభవా!

వైదటీమాక్షి లబ్ధ బహు
తత్త్వ మహత్వ కవిత్వ శారదా
దేవి సుధామహోక్తిలయ
ధింధిణీ తాణత హేతి మర్దళ
ప్రావృతమేయ నీంట వి
రావ సముద్భవమైన మన్మనః
శ్లాఘ సమాశ్రయించిత! భ
వాబ్ధిని దాటఁగ రామచంద్రునిన్

విలసద్రత్న మరీచి మాలికలచే
విశ్వంభరా దేవి ని
గ్గొలిచె స్వాత్మ విశాల వైభవ యశః
శ్రీలంకృతాస్నాతయై
పలుకుం గొమ్మయి వాక్ప్రసూనములు నీ
పైఁజల్లి కీర్తింప భూ
తలమందాలన సేయుమయ్య! సుఖమున్
దైవారి పేరందఁగన్

లేళ్ళ వేంకట రామారావు

ఎవ్వఁడగోచరుండయి ము
నీంద్రుల దృష్టికి దాఁగియుండుఁ దా
నెవ్వఁడు సర్వలోకముల
కీశ్వరుఁడై భరియించుచుండు నిం
కెవ్వఁడు యోగిమాత్రమున
కేర్పడి త్రిప్పును హా! సుదర్శనం
బెవ్వఁడనంతశక్తికి మ
హేశుఁడు, వానిని భక్తిఁ గొల్చెదన్!

శ్రీకమలా రమాయణ వి
శేషసమగ్ర సుగ్రహస్థి మై
వాటిల జేటసూర్యుఁడు, గు
ణార్ణవ చంద్రుఁడు, స్వామి! రాఘవా!
శ్రీరిపుమెప్పుఁ జేయునను.
శిక్షణశస్త్రుల విద్యనేర్పి నీ
శ్రీకర పాదపద్మములఁ
జేరినవానికి శాంతి గూర్చుమా!

తుమ్మలవారి కిమ్ముఁడను
తోయజ మిత్రుని రాజ్యపాత్రలోఁ
గిమ్మని కావ్యమొండు నవ
రమ్మగు విజ్ఞపరాలురాలుగా
నిమ్మకు నీరమెత్తినటు
నేర్చినదంతయు వృద్ధిఁ బొందఁగా
నిమ్మని మెప్పుఁ గూర్పఁగల
సాహసవర్యుఁడ, నీతికాముఁడన్!

శతవధాన విధాన చాతుర్యమున వెగ్గి
యనుఁగంబారీల నెక్కె నెవఁడు
సాహిత్యవీథిలో సత్ప్రభువుల్ మెచ్చఁ
జంద్రఖండ జ్యోత్స్నబర్లె నెవఁడు
తనపల్కుచేవను దాండవించెడి వాణి
ఉయ్యాల సవరించి యూపెనెవఁడు
తన భాష శరధిలోఁ దానమాడి, సనాత
నాధ్యాత్మ కానందమందె నెవఁడు

మధురతాపూర్ణ హృదయంపు మార్గమిచ్చి
యాశమై నన్ను సంస్కృతుఁజేసె నెవ్వఁ
డతని వేలూరి శివరాము నస్మదీయ
హృదయమున నిల్పి పూజింతు నెలమిఁగాంతు!

ముగ్గురు సత్కవుల్ మురిసి గూర్చిన భార
తామ్నాయ గరిమలో నలరి పల్కి
పండువెన్నెలఁ జిందు ప్రతిభల నూఁగిన
కృష్ణ భూపతి కీర్తిఁగెరలి యాఁడి
మానవేంద్రులఁ దిర్చిమన్న నల్వడసిన
కవిసార్వభౌముని కళల దూకి
సకల కళాపూర్ణ సంపత్తిలో మునిఁగి
తేలినభట్టుమూర్తి నెడి నమ్మి

వారి పాండిత్యముల మెచ్చి వారిఁజొచ్చి
వారిఁగన్న కంటకొకింత వేరఁదీసి
మద్ధితాను రాగమ్ముమై మనుపు మున్మ!
యర్థి నర్పింతు గిడిగిళ్ల నాంధ్ర వాణి!

లేళ్ళ వేంకట రామారావు

మన్మధుర మధురకవితా మధువుఁజల్లి
అంబ! యోలలాడించెద నాంధ్ర జగము!
నీదు కంకణ ఘలఘలా నిస్వనంబు
సుంత నా నిస్వనంబులోఁ జొనుపు మమ్మ!

ఇంద్రకీలాద్రి నీకింటి దీపంబగు
        నాగార్జునాద్రి నీనాట్యశాల!
కొల్లూరు నేల నీకుందనపుఁ దొడవు
        హంపిగిరులు నీ విహారభూమి
అమరావతీపురి యందాలగని నీకు
        సింహాద్రి నీపుణ్య సీమగిరము!
తిరుమల క్షేత్రంబు తీర్థయాత్రము నీకు
        భద్రాద్రి నిధి నీకు నిద్రగీము!

ఒంటిమెట్ట దేవళము నీయింటి వేల్పు
మల్లికార్జున నేల నీమణియు పేటి!
నీ వరించి వలఁగొనని నెలవు గలదె?
తెలుఁగు నేలను పాలించు తెలుఁగుతల్లి!

కొండవీటి ప్రభుల్ కోరి వరించిన
        భక్తి విశ్వాసముల్ వారికిచ్చి
ఆంధ్రనాయకు కీర్తి మద్వితీయము గాఁగ
        యమర గానంబున కాత్మ నలరి!
చిన్నారి కైతల సింగారమున కుచ్చి
        బంగారు పాత్రలఁ బంతిపెట్టి!
రాయల వీటిని రమణీయ లీలార్థ
        మంజుల కవితలు మనిచి పెనిచి!

లేళ్ళ వేంకట రామారావు

తెలుఁగు మాగాణమున విత్తి వెలుఁగులిచ్చి
యాదిరాజుల చరిత రవ్వంత జార
పీక ముప్పొరిద్దు వారిని సాకితివు!
అంజలింతెద నీకహో! యాంధ్రమాత!

ఎనలేని కైతకు నీడఁ గల్పించెను
త్యాగియై వేమనయోగి వరుఁడు!
చెదరని రాగాల జీవము పోసెను
సాత్వికశక్తిని త్యాగరాజు!
భద్రునిసేవలో భద్రము లొసఁగెను
రామాలయముఁగట్టి రామదాసు!
మకరంద మాధురీ మార్దవమ్మునఁ బల్కెఁ
బంభావ వాణితోఁ బోతరాజు!

నాఁడు నేఁడును బ్రతుల నడతలందు
భావగర్వితశ్రీలకుఁ బాదుకొల్పి
భక్తి నీరాజనాలను వరలుచుంటి
వమ్మ! కేల్మోడ్తు నీకహో! యాంధ్రమాత!

వ్యాస వాల్మీకి కాళిదాసాది కవుల
కెరఁగి, శ్రీనాథతిక్కన యెఱ్ఱనాది
తెల్గు కవిలోకమును మదిఁ దీర్చిదిద్ది
తలఁతు నిప్పటి కవులను దాల్మిగదుర!

కుకవి నింద సేయుట కంటె సుకవి చంద్రు
ఘనతఁ బొగడుట మిక్కిలి కలిమియన్న
గాఁదలంచుటురవుకాదె? కవులుకాని
మఱిరవులుకాని సృష్టిని మఱుఁగువడరు!

ఇష్టదేవతానమస్కృతియు, గురుస్తుతియు, బహుళాంధ్రమాతా ఒహూకృతియు, పురాతనాద్యతన కవిపుంగవుల నమస్కృతియు, కుకవి నింద కంటె సుకవి సహనా కృతియు, నెఱపి సమాహిత చిత్తంబున నొక్కయెడ నున్న సమయంబున నొకానొక యుత్తేజంబైన కావ్యంబొండు వ్రాయ వేడుకఁ బై బుద్ధి వొడమెడు, శ్రీ కుమార సంభవమను కావ్యంబు నా తలంపున మెఱయు, దలపంకించి, యోడుగిలిచి, యద్దాని తెలుఁగు సేఁతకుపక్రమించి తపోవనంబని నామాంతరమున రచియింప దొరఁకొంటిఁ దత్కథాక్రమంబెట్టి దనిన

# కథా ప్రారంభము

నారదమౌని పుంగవుఁడ
నారత భక్తిపరాయణత్వమున్
శ్రీరఘురాము సేవలను
జిత్తము హొబ్బమునందు నిల్పుచుం
జేరఁగ వచ్చె నింద్రుని వి
శిష్ట పదాధికమున్ సుధాముఁడున్
గౌరవమిచ్చి మెచ్చి తగు
కార్య మారయుచున్న వేళలన్!

వచ్చిన మౌని చంద్రుఁడు స
భా ముఖమందలి వేల్పు జోదులన్
సచ్చరితాత్ములైన బహు
సాహసవీరులఁ గామితార్థులన్
మచ్చికఁ గన్న మిత్రులను,
మంత్రుల, వారల భాగధేయులన్
ముచ్చట దీర నందరకు
ముందుగ దీవనలిచ్చి మెచ్చినన్ !

సంచడిఁ బాద్యమర్ఘ్యములు
చాలఁగ మౌనికి నిచ్చి యింద్రుఁడున్
మందపు నవ్వుపువ్వులను
మన్నన జూపుము నుత్తమాస నం
బందు, మునీంద్రు భక్తిమెయి
నాదరలీలల నిల్పి మ్రొక్కఁగన్
జిందిన నవ్వుమోమున వ
చింపఁగ నాగెమునీంద్రుఁ డంతటన్

వీటి లోకముల్గలుఁగఁ
జేసిన తారకుఁ డంత మెండుఁగన్
మూపిలు గట్టివానిని స
మూలముగా హతమార్చి సట్టి సు
శ్రీకరమూర్తిఁ గాంచి ముదిఁ
జెందిన వేడ్కఁ గంములొ్కనంగ నే
నాకమునుండి వచ్చితిని
నాయకవర్య! వచింతుఁ దత్కథన్!

అనవుడు నాదటన్ నిలిచి
యాలనసేయి కుమార భద్రుఁడా
వినయ విధేయమానిఁగని
విన్నుము! నాకథ నాలకింతు నో
మునివర! తావకీనమగు
మోవినిపిన్న కథాళి సుభ్రముల్
పెసుచుసు, నీతిధర్మములు
పెద్దఁగ లోకములెల్ల మెచ్చగన్!

అంత మహేంద్రు మండలి మ
హాద్భుత శక్తుల కాంతికాముల్తై
భ్రాంతిమితావలంబులయి
పాయని భక్తిని విన్నుసుండ నా
ద్యంతము నారదుండు తన
యాదరమేదురభక్తి భావముల్
మంతనమాడఁ జెప్పఁగఁ గు
మార విభుండు రసజ్ఞుఁ డూకొనెన్!

## నారదుఁడు కుమారస్వామికిఁ బార్వతీ జనన వృత్తాంతమ్మెఱింగించుట

ఉత్తర దిక్కుగా నొకడు
నుజ్వల కాంతులఁ బేరుఁగాంచి స
ర్వోత్తమమైన కీర్తుల గు
ణోత్కరులైన జనంబు మెప్పులన్

మొత్తముఁ గూర్చుకొన్నది య
మోఘపు శక్తుల నీడలేక వ
త్యుత్తమదేశమై వెలుఁగు
చుండె హిమాలయమన్న పేరునన్!

గంగా సింధుజలాభిషేకముల హా
ఖ్య శ్రీలఁ బెంపొంది స
ర్వాంగీకారకులై సుఖాత్ములరై,
నానా క్రియాశీలురై
సింగారించిన మాతృభూమి కెపుడున్
శ్రేయంబుఁ గల్పించుచున్
నింగిన్నేలను దన్నుచుం దిరుఁగుచు
న్నిల్వంగ నేర్చెం బ్రజల్ !

అందలి మెప్పుఁ గుప్పలుగ
నప్సర కన్నియపిండు వచ్చుచున్
సుందర మూర్తులై తిరుఁగు
చున్ మఱినాఁటల బాటలందు నా
నందముఁ జిమ్ముచుండె దరి
[illegible] కృతమైఁ గడు వేడ్కలందుచున్,
స్యందనమూర్ధి వాహనపు
సందడిఁ దిగ్గజుసుండు శెవ్వడున్ !

తూరుపు పశ్చిమంబుల య
ధోచిత సృష్టిని మేనుఁ బెంచి సం
ధ్యారుణరేఖ లన్నియు
యామినికాంతకు పేవలిచ్చుచున్

ధారుణిభాగ మందెదిగె.
దాంతిగుణార్ణవ చంద్ర భాగుఁడౌ
దారు హిమాలయుండు ఘన
సమ్మతిఁ దిత్యువినేలుచుం గృతీ!

సాదుతనంబు పుష్పాడి ప
సందున మెత్తనయ్యె విరాజిలం
బ్రోదిని బెంచినట్టి నెళీ
పోడిమిలెల్ల దళంబులై చనన్
మేదిని మెచ్చ సేవలను
మించి రహించె హిమాద్రిరాజు స
మ్మోద విలాస జీవితపుఁ
బుష్పసుగంధములెల్లఁ జల్లుచున్!

కిన్నెర దేవతాంగనలు
క్రీడవిలాస పథానువర్తులై
తన్నగిరాంతరమ్మున సు
ధామయ జీవిత భాగధేయులై
మిన్నులు పట్టి యాఁడుచు స
మీపము నందలి రాజశేఖరుం
దిన్నని పాటలం బొగడి
దీవన లిత్తురు సత్కళా నిధీ!

అతనిరాచకార్యముల
కద్భుత శక్తులు వాలఁ గూర్చి సం
ప్రీతిని రాజుఁ జేరి తమ
పెద్దతికమ్మును జాటి చెప్పుచుం

ఊత మనస్కులై వరలి
పోవుదురెంతటి దేవ కాంతలున్
ఖ్యాతికి నా హిమాద్రి మహి
మాలయమై చన! సత్కృపా విధీ!

తన రాజ్యాధిక లబ్ధ చిత్తమున సం
తానార్థియై మేనకన్
వనితా రత్నము వెంట్లయై విజయు మ
హ్యానంద మై పొంగ లా
వన లాలిత్యము గ్రొంజిగుళ్ల సునుపున్
బంగారు పూమొగ్గలం
దనరెత్తంగ, నగేంద్రుడేలె నిల నా
పోర్ద్వంబు గుప్పించుచున్!

తన మర్యాదకు రాజసమ్ము నిలుపన్
దాంపత్యరాగాము బం
ధన మింపారగ హృద్యభావ వితతిన్
ధర్మాను కూలంబునై
తనువెల్లన్ బహుభంగిమింబుల నిశాం
తః కాంతులింపొప్పగన్
గనియెన్ మేనక, పుత్రరత్నమొకనిన్
గారాబుమైనాకునిన్!

అతడు, దక్షిణాభిముఖు
డై చని వాలగ బర్వుపర్వులన్
శిలవాత పోతముల
వెల్మి ఘటించి ముఖంబు దేరి య

ఖ్యాతిత, శక్రుని దౌష్ట్యమున
కాతని నాయుధ భీతి నెంచుచున్
చేతము విహ్వలంబగుడుఁ
జేరె సముద్రపు గర్భగోళమున్!

## పార్వతీ దేవి పుట్టుట-పెరిఁగి యాటలాఁడుట

పాండుర వర్ణముఁ గలిఁగి
పల్మరు నొప్పెడి దేహయష్టికిన్
మెండగు పూలపాన్పులను
మిక్కిలి పేర్చి సుఖంపు గర్భమున్
దండిమగంటి మేనకకుఁ
దక్కెను దాని మాతృమూర్తినిన్
రెండవ కాన్పుగాఁ గొమట
రెచ్చిన పెంపు గుములొక్కనంగనన్

సకల చరాచరంబులొగి
సంతసిలెన్ భువనత్రయంబులన్
సుకరములై, యనూహ్యమగు
శోభితకాంతుల విజ్ఞపీగె, భ
క్తిని మధురాను భూతులయి
కీర్తిగడించె యథావిధిం బ్రజల్
శకునములెల్లఁదోచె సుఖ
కాంతిని గూర్పఁగఁ దల్లిపుట్టుకన్!

మింటను మోహరించిన య
మేయగుణాస్పద దేవతాళి పెన్
జంటలు జంటలై గురిసెఁ
జారు వికీర్ణపుఁ బుష్ప వృష్టినిం
గంటికి విందుఁ గూర్చెడి వి
కాస పరంపర ధాళధళ్యముల్
మింటికి నాన్రివాలఁగ ను
మంగళి పుట్టిన కాలమందునన్ !

ఆ బాలామణిదివ్య తేజమున ని
త్యానంద సందోహముం
జావిర్లిం బలె, వృద్ధిఁ జెందుచు సురా
శాఖావలబ్ధాకృతిన్
సాబాలెల్లడఁ బంచికొంచు నిజవా
సాధీన భద్రాంగియై
యేదామల్ గణియింప నెప్పుడు విహా
రేచ్ఛా వినోదాత్మయై

ఆటలపాటలం దొడిఁగి
యాకొను వేళ నారగించుచుం
జాటునమాటునం గదిసిఁ
జాలక వేడుకమై భ్రమించుచుం
దేటపదంబులం బలికి
తేటుల ఝుంకృతి నాదగీతులం
బాటవ మొప్పఁ బాడుచుఁ బ్ర
హాసహితాత్మ తిరుంగునెప్పుడున్

పక్కని పూపొటీరముల
చాటున మిక్కిలి పెగ్గిపెర్గి పెం
పెక్కన దేవదారు తరు
శీవెడి నీడఁ నాటలాఁడు మం
దక్కువకాని ప్రేమమయ
దాంతిగుణాశ్రితవైఖరీలం
దొక్కతి! కాలమున్గడుపు
హాహకు నందదదేమి భక్తియో!

ఒకచో మల్లియ తీపటూయెలల, సౌ
ఖ్యోల్లాస మొందూఁగు వే
రొకచోఁ గోకిల గానమాధురిని నో
రూరంగ నాలించుఁ గొం
డొకచోఁ దీపరసాలసాల ములస
ర్వోత్కృష్టతస్మెచ్చు, నా
పికవాణీమ్మృదు గానలాలసుఁ సుహా
పేయమ్ముగా నాఁడుమస్ !

ఒకచోఁ గేపల కల్పనాకథల కో
హో! యంచు నూఁగొంచు దీ
పికదాక్షిమ్మున నాడుఁగప్పు, నొకచో
విద్యావివేకమ్మునన్
మకరాంకాశ్రిత భావలగ్నమును సం
బాళించి భీష్మించు, వే
రొకచో నేత్ర సువర్ణ లోకనము వి
ధ్యుక్తింబుఁ గావించెడిన్ !

శేశ్య వేంకట రామారావు

సంపఁగి మొగ్గల న్వలచి
　　　　చక్కన గూర్చుచు మాలలెన్నియో
చంపకమల్లి చేర్చుచు స
　　　　చందు తెలుంగుల ముద్దు పేయఁగన్
చెంపున మల్లి మొల్లలను
　　　　వెన్నెలకొండగ గుట్టవోయుఁ బెన్
సంపదలిచ్చు దేవియయి
　　　　సొంపుగ వాఁడుచు మందునెప్పుడున్

పర్వత పుత్రియొాటఁ దన
　　　　ప్రాభవమొప్పఁగఁ బార్వతీ యనెం
బర్వతరాజు, తల్లితన
　　　　పట్టు "నుమా" యని పిల్వఁ బంపెదాన్
పార్వతి చేయఁబోకుమ! త
　　　　పస్సని హెచ్చరికంపుటర్థముం
బర్వతరాజు, మేనకలు
　　　　పల్కిన పల్కులు పేర్లుగానయెన్ !

యౌవన ముద్భవంబగుడు
　　　　నామె విహూత్తమ దేహకాంతులం
జేవయులావుఁ గల్గియు, ప
　　　　సిండి మెఱుంగులఁ దేలియాఁడు నం
జీవముపోసి కూర్చిన ప
　　　　చేతన శిల్పపు బొమ్మయాయనన్!
భావముగల్గులాగువ కు
　　　　భావసౌందర్య! తెలుంగు-షణ్ముఖా !

అంతట నొక్కనాఁడచటి
కానుఁడు దూరము నంద శంకరుం
డెంతయు నోర్మిమైఁ గడిది
సేవిన భక్తికి భావశుద్ధికిన్
దొంతరఁగట్టె మేలిమిని
దోఁగెడి దేహపుఁ గాంతి పస్తులం
జింతనలేని వాయలను
జేరి కడంగెఁ దపస్సు సేయఁగన్!

కమ్మని వాసనల్ కలిఁగి
క్రమ్మిన నీడల దేవదారు వృ
క్షమ్ముల సొంపుఁగల్గి నిజ
గాంగ జలమ్ముల హాయిఁగొల్పు క్రొ
వ్వమ్మగు శబ్ద సంతతిని
బాటపినీరుసుగల్గి, మెండుగన్
సమ్మతిఁ గూర్చుకాననము,
శంకరుఁ డాప్పెఁ దపస్సు సేయుచున్!

## తండ్రి హిమవంతుఁడు పార్వతీదేవిని శంకరదేవునకు, సేవలుసేయ నియమించుట

వెన్నెలకొండరాయఁడు ప్ర
వింపి మహేశ్వరపూజ సేయఁగాఁ
జన్నవి కొన్నివాళ్లు, తన
పల్పిన సేవకుఁగూఁతు పార్వతిం

వన్నెగ నద్రిరాజు తన
బాధ్యత మేరకు నామెఁ బంపె నా
పన్నగరాజ భూషణునిఁ
బ్రార్థన సేయుచు సేవలీయఁగన్!

అందులకామె వల్లెయని
యర్ఘ్యముఁ బాద్యము లీయు సేఁతలన్
ముందుగ నిల్పివేయుచుఁ బ్ర
మోదమునంద శివుండు, పూజకుం
బొందికఁ గూర్చి వస్తుతతిఁ
బుష్పలతాదులఁ జేర్చి భక్తితో
వందన చందనాదులను
బంచుచుఁ గాలముఁ బుచ్చుచుండెడిన్!

అంతటఁ గొంతకాలమున
కప్పట వేల్పులు గూడివచ్చుచుం
బంతులు బంతులెల్లరును
పార్వతి భర్గులఁ జేరి పూజలం
దెంతను జేయుచుండ మఱి
చిత్త విలాసపు వేడ్క మెప్పులం
దొంతనఁ గూర్చి చెప్పినపుఁ
బొందిక పొందిరి స్వామి దీవనల్!

గోవ్యాఘ్రంబులు సర్పభేకములు సం
కోచంబు లేకుండ సీ
ద్దావ్యాజంబున ప్రేమకల్పితపు శ్రీ
ద్ధాభక్తి తాత్పర్యమున్
ఆవ్యానందము పొంగులెత్తఁ గడు వి
న్నాణంబుఁ జూపించుచున్
భవ్యంబై యలరారుచుండు నెపుడా
భస్మాంగు నేతృత్వమున్ !

అనిన విని యటమీఁదటి వృత్తాంతంబెఱింగింపుమని యడిగిన—

భూరికృపా మహాత్మా !
సారకవిత్వ మహిమానుసారా ! వీరా !
సూరిజనాధారా ! బహు
హారజానంద గార్యగోచిత దేవా !

వేదాంతార్థ వికాసా !
శ్రీధవళాంభోరుహ పదసేవిత భక్తా !
సాధుప్రకాశ బహు ॥
న్మాది వినాశకరపాద ! మధురాకారా !

— ★ —

శ్రీమతే రామానుజాయనమః

# తపోవనము

## ద్వితీయాశ్వాసము

-:o:-

శ్రీ లావణ్య గుణాన్విత
లీలామానస కుమార! లిఖితాపూర్వా
కాలాలిత సుకుమార! వి
శాల హృదంతర విహార! సంగరధీరా!

వినుమో మహాత్మ! తారకుఁ
డను రాక్షసుఁడనిమిషులం దొడరి యుద్ధమునన్
దొణఁకక బాములఁ బెట్టుచుఁ
ఘనభైరవుఁడై దశముఖభీతిని గొలిపెన్!

### తారకుఁడు దేవతల మీఁదకు దండెత్తుట

తారకుఁడెత్తి వచ్చి బహు
తాపసముఖ్యుల, వేల్పు సంతతిన్
ఘోరపరాభవానల ని
గూఢవిదగ్ధవికార చేష్టలం
దోరౌనరించి కూల్చినఁ బ్ర
పూర్ణ మనస్కులు దేవతల్ విధిం
జేరి విచారమందిరి వ
చింపఁగలేక, మయూర వాహనా!

లేళ్ళ వేంకట రామారావు

తారకుఁడచ్చు రాక్షసుఁడు
తార్కాని చేసిన యుద్ధభూమిలో
నీరముపోసి పెంచినను
పీల్గుసు పచ్చనిపైరు పస్యముల్
తీరపు భూములందు పుతి
తీర్చి రచించిన పల్లెవాటికల్
వారెదు దక్కనీఁకఁడమ
సంబునఁ గూల్చె, మయూరవాహనా

దినకరుఁడేపు మీఱి తన
దివ్య రథంబును దోలుచో వడిన్
వినయకరుండునై తగిన
విజ్ఞతఁ జూపుచుఁ దారకాసురం
గనుచు, ముహూర్తమాత్రము ను
ఖంబును గాంచుటెరుంగకా విధిం
గనలుచుఁ గోపతాపములఁ
గాలముఁ బాపె; మయూరవాహనా!

తొలికళలన్ని శంకరుని
తోడువ విల్చి విశాఖు డెందమున్
మలికళలన్ని తారకుని
మన్ననఁ జాలఁగొనంగ నిల్చి సం
చలనము సేయుచుం బురముఁ
జాలఁగ దిద్దుచుఁ జంద్రుఁడన్నిటం
జలివెలుఁగై శ్రమించుచు వి
చారము నందె, వివేకశూన్యుఁడై!

లేళ్ళ వేంకట రామారావు

పనివడి వాయుదేవుఁడును
ప్రార్థన చేసెడి మాడ్కి తారకుం
గని, తన మేను నిబ్బరపు
గాలిని వింధ్యము మంద మందముం
బొనరుచుఁ జామరమ్మిడుచుఁ
బొందును జావము వాని నింటిలో
సునిశిత సేవలందుఁగడుఁ
జొక్కుచునుండెఁ ప్రభూ! దయామయా!

ఋతువులు నారు నొక్కటయి
యేలిక తారకునింట వేవిధుల్
బ్రతుకుల బాధలెంచి తమ
బాధ్యతలెల్లఁ దలంచి యాడిగ
మ్మతి వికటమ్ముకాఁగ తన
మంతటఁ బుష్ప వరాగ వాసనల్
నతమొనరింపఁ జేయుచు న
నూహ్యపుఁ గష్టముఁ జొక్కెనెంతయున్ !

తారకునింట వార్నిధి సు
ధారసమూర్తి నిరంతరమ్మునన్
దోరఁగఁ బండి మెత్తి తొలి
దొంతర ముత్తియ పంట రాసులం
జేరిచి భాగ్యహీనుఁడయిఁ
జేసెడిదేమియు లేక, కన్నపై
నూఅట సెందెనయ్య ! మహి
మోన్నతధామ ! మయూరవాహనా !

తమమణిదీప్తి కాంతులను
దారకుఁడింతఁ దనేక దృష్టిగాఁ
గ్రమమునఁ దీర్చిదిద్ది తమ
కంబున నాఁడిరి పాపతేఁతుల
త్యమితపునాట్యభాగమునఁ
దన్మయులై కతుమగ్రులై పతా
గ్రముల వటించి గాసిలుచుఁ
గాలముఁ దాపె, మయూర వాహనా!

వేలుపు బృందముల్ కవలి
వృద్ధమహాత్ముఁడు బ్రహ్మఁజేరితాన్
మేలుగఁ దారకాసురుని
మెచ్చి వరంబుల నిచ్చినప్ భుజా
స్ఫాలన మొప్పఁ దారకుఁడు
వైరవుఁడై విదళించె దిక్కులన్
"ఎలవరంబు లిచ్చితని
రించుక మ్రొక్కి," విజానమందుమన్!

అంతట బ్రహ్మదేవుఁడు సు
శాంతముకాఁగల దానికర్థముల్
హంతనగూర్చి దేవతల
హొందుమజేరి వచించెఁ గష్టముల్
దాంతరలైనవానిఁబడఁ
ద్రోయఁగ నున్నది కార్యమొక్కడున్
"జింతల, నూఅడిల్లుడవి"
జెప్పెనువ్యామి! మయూర వాహనా!

తడయకఁ జక్రియేను గడు
దాలిమిఁ జూపి యెఱింగియే వృథా
తడవఁగఁ గీడువచ్చునని
దార్కొని యుద్ధము సేయుటొప్పమిన్
గడువడిపీనిఁ ద్రుంచవిష
కందుని వీర్యమునన్గనించువాఁ
డడుగిడ నెగ్గునంచు, సుఖ
ముబ్బ వటంచువిధాత వల్కఁగన్

కాఁగలదాని కెంతయు వి
కారము సెందక పార్వతీ వివా
హాగమనాది కార్యముల
నంతరమందుదయంబు నందువాఁ
డీ గమనార్హుఁడౌనసుమి
హెచ్చరికంబునుజేయ దేవతల్
ఏగిరి వారివారి విధు
లెంచుకొనంగ మయూర వాహనా!

అచ్చరలోకి మెల్లడల
నారట మందుచు దుఃఖరాసులై
వెవ్వెర నింద్రుఁ జేరి తమ
వెట్టుల నెట్టుల నెట్టఁ గావలెన్
మచ్చెడి మార్గ మెయ్యది' య
మేయచరిత్ర' యనంగ నింద్రుఁడున్
మచ్చరకించి యిట్టులనె
"మారుని సాయముఁగోరఁ గావలెన్"

లేళ్ళ వేంకట రామారావు

అని నుడివిన నవ్యలి కథా విధానం బెట్టులని యడిగిన

ఘోరాపద్దూరీకృత !
వీరగుణాంచిత విశాల విశ్వాత్మపదా !
పారావార పరీతా
పారమహీజనసపూజ్య పాద కుమారా !

కామితార్థదాయి ! వరప్రకాశకార్తి !
పార్వతీ శివపుత్ర ! సౌభాగ్యచైత్ర !
సర్వవిద్యాప్రకాశ ! తుగాగ్ర వేద !
నిత్యకళ్యాణవేష్టిత నిర్వికల్ప !



శ్రీ రామచంద్రాయనమః

# తపోవనము

## తృతీయాశ్వాసము

-:0:-

శ్రీమద్దివ్య వివేక సు
ధామయ మూర్తీ! వినోదతాండవకార్తీ!
సోమాది భాస్కర మతా!
క్షేమంకర! విమల భక్త సేవిత పాదా!

అవధరింపుమో దేవ! మహాద్భుతమగు
చర్యయొండు కలిఁగె దాన శంకరుండు
కాముదహియింప నాతఁడు కాలగర్భ
మందుఁగలిసెఁ దత్కథ వినుమా! కుమారా!

### ఇంద్రునాజ్ఞ మన్మథుఁడు పరిపాలించుట

ధీరత శక్రునానతి మ
దిందలపోసి యనంగుఁ డేపునన్
నేరుగ నింద్రుఁజేరి తన
నేర్పును గార్యము పట్లఁ జూపఁగన్
దీరుగ భక్తి భావములఁ
దేరిననాయుధ పంచబాణముల్
పేరిమిఁజూపి మ్రొక్కికడు
వీరవిహారమొనర్ప నుండఁగన్!

లేఖ: వేంకట రామారావు.

సంతసమొప్ప వ్రజితన
సాధువునెంచి తదేక దృష్టితోఁ
జింతనసేసి వచ్చిన వ
జీరుఁడనంగుని జాని యిట్లనున్
బొంతన గూర్చుమయ్య! మన
హొంచిన కార్యము నెల్లసిద్ధికాన్
పంతనచేసి చూడుమ! వ
పంతుని దోడ్కొనిజేయు మమ్మడిన్!

అదిగో! చక్కని దేవదారువన ము
ద్యాగార సౌందర్య మిం
పొదవన్ దృష్టికి గోచరంబగుచు స
మ్మోహాతి మోహంపుఁ బూఁ
పొదలన్ గూడి కడుంగడు న్వెలుఁగుచుం
పొల్పారు, చుండెన్ సుమా!
అదియే భర్గునివాశ్రమంబగు మహా
హ్లాదంబువంజూడుమా!

మేదినికెల్ల నీశ్వరుఁడు
మేలును గీడుల నాదుకొంచు స
మ్మోదవిలాస భక్తులను
మూదలనెంచి యనేక కోర్కులం
బ్రోదిని దీర్చి, మెచ్చినెటి
పోడిమిఁ గూర్చు మహానుభావుఁడై
చేదున్మ్రింగి లోకములు
వేధ్పడ కుండఁగఁ గావ మండెడిన్!

వాని ముఖాబ్జమం దెదుటి
భాగమునందుపవిష్టుఁడై మరా
శ్రేణికిఁ ప్రేమపాత్రుఁడును
జిత్త యశోధనుఁడైన నందుఁడన్
వానికి మ్రొక్కులీయుమ! శి
ఖంబులు పేకురు వానినంటినన్!
దీనజనార్తులం గడిమిఁ
దేరిచి లాలనసేయు నాథుఁడున్!

నందుఁడు స్వామివాహనుఁడు
నర్తన కన్యలముందు నిల్పి యా
నందముతో మహానటన
నాయకుఁడై సురముఖ్యులందరున్
వందన మాచరింపఁదగ
బాధ్యత మేరకు వారివారికి యా
నందము పాలుపంచికొని
నాట్యము సేయుచునుండు మారుఁడా!

ముల్లోకంబులు నిత్య వైభవము లం
బూర్ణాధిపత్యమ్మునన్
సల్లాపమ్ములు సేయుచుం గుడుచుచున్
సంతోష రాగాంబుధిన్
ఉల్లంబుల్ వెలరేగ నీదుచును సౌ
ఖ్యోల్లాస హాసంబులన్
ఎల్లన్ వేళలఁ జేయుచుండ శివుఁడీ
క్షించున్ సుమా! మారుఁడా!

వలపులఱేఁడు వీవు, నిను
          బట్టఁగఁ బగ్గములేదు సృష్టికిన్
జలనముఁ జేయఁగల్గు బహు
          శక్తిసమర్థతఁగల్గు వీరుఁడా!
సులభము కాదు శంకరుని
          జొచ్చి వికారపుఁ గాముఁ జేయుటల్
తలఁచిన భంగపాటొదవుఁ
          దార్కొని జేయమనంబు నెంచుమా!

ఐనను వేల్పుటాశలు సు
          ఖైక్యతఁ జెంద మనోబలంబుతో
మేనును నిల్పి సాహస స
          మీక్షను జేయుము! బాణమెక్కిడిన్
బూనిన కార్య మొప్పగును,
          బూవిలుకాఁడ జయంబు నీకగున్
జాన నగాత్మజస్తవయు
          శంకరదేవుని రెచ్చఁగొట్టుమా!

మిక్కిలి రూపురేఖలను
          మేలిమి బంగరు బొమ్మయోయనం
జిక్కనిమేని సౌష్టవముఁ
          జెందిన నైతిక ధర్మ రూపముం
దక్కువకాని కాంతిమయ
          దాంతిగుణాభరణమ్ముఁ దీర్చుచుం
జెక్కెను బద్మజుండు తన
          శిల్పపుఁ జాతురిఁ బార్వతీ సతిన్!

తెల్లని కన్నులుం దొవరు
తీర్చిన చెక్కిలి భాగముల్ నెఱా
జల్లని చూపులం గిలిగి
సొదుతనంబు విరాజిలంగ ఁ
లల్లిస వీను దోయియు సు
ధాంకని షించు ముఖంబు కాంతియున్
గొల్లఁగఁగొన్న పార్వతి త
గున్ శివకామినిగా ధరింపఁగన్!

తామరి పూదులన్ గదిసి
తాపసులీలల దేహమంతయున్
ప్రామిన భూషణావళుల
పద్ధతిఁ గూర్చి శివార్చనా విధుల్
నీమముఁగల్గి పేసుసు ము
నీంద్రులపాళికి మెప్పులీయుచున్
గామిత దాయియద్రి సుత
కష్టసుఖంబులఁ దీర్చు మన్మథా!

అల్లదె వంగి వంగి వడ
యాఁడుచుఁ గూర్చిన భక్తితో మనో
వల్లభుఁ జేయనెంచి శివుఁ
బల్మారు నెంచుచుఁ గోరుచున్నదా
పుల్ల సరోజనేత్రి! శివు
పుణ్యపురాంగనగా వరించి రా
గిల్లి వికాల దృక్కులను
గేరుచున్నది చూడు! అంగజా!

రేర్ప వేంకట రామారావు

అనవుడు నింద్రుమాటలకు
సంగజుఁడేకమునై వినమ్రతన్
విశయవిధీప్రలాపమున
వేగమె శంకరుపైన బాణముల్
గొనయము లాగివేయ మదిఁ
గుంది మనోవివశుండునై శివుం
డు, నుదుటి కంటిమంటలను
దుశ్చనుమారుని బూదిసేయుమన్

ప్రమదగణంబుఁ బోడ్కాని వి
రాశిలు నాశ్రమముందొలంగి యే
గె మృదుఁడు, భావకోన్నతిని
గీప్పడఁజేసి, తమంతఁదాము గా
మమతలు వీడి నెచ్చెలులు
మౌనఫలాశ్రయమంది నేగె, వా
హిమగిరి రాజపుత్రిక! స
హింపఁగరానిమనంబుఖందఁగన్!

అప్పటు వాసియేగె శివుఁ
డాగ్రహమందుచుఁ గాముచేష్టలన్
మెచ్చుకొనంగలేక తన
మేనుమ గంపములెత్తి వ్రీలఁగన్

అప్సర పిందువెంటఁజన
నార్యయునేగె హిమాద్రిఁజేర నే
హెచ్చములేని నెచ్చెలులు
పోయిరివారి గృహాలు పేరఁగన్

అని నుడివిన మీఁదటఁ గుమారస్వామి యవ్వలి కథా విస్తరం బెఱింగింపుఁడనిన

హలాయుధధారి కుమా
రా! లలితోక్తి ప్రవచనరాగ విహారా!
మాలాలంకరణ కలిత
వేలాయుధధారి! బహుళ విజయ విహారీ!

సురసైన్యాన్విత నాయక!
నిరవద్య గుణాకర! వర విద్యానందా!
పరమేశ్వర మృదులాలిత
వర తనయా! త్రిభువనీసుపాలిత దేవా!

—★—

శ్రీ తిరుమల వేంకటేశాయనమః

# తపోవనము

## చతుర్థాశ్వాసము

-:0:-

శ్రీ విమలకుమార కుమా
రా! విజయాధిక సరాగ రాజిత దేవా!
సౌవర్ణ విలసిత నయన!
పావననామ! మృదుమధుర భాషావేషా!

భార్యభర్తల ప్రేమలోఁ బాదుకొన్న
తీయఁదీయని భావాల తీరులెన్నొ
కాలగర్భముం గలిసిన కాము మృతిని
దెలియఁ బల్కి, రతీదేవి తెలియుమన్న!

## రతీదేవి భర్తృమరణంబుఁ గాంచి విలపించుట

అంతటఁ జింతజం గుమిలి
యద్భుతలీలలఁ జిత్త మోపలే
కింతటి వంతబేరులకు
నీడును జోడును లేక కంట నీ
రింతలు వంతలై గురియ
నేడ్చె నవంగువిభార్య యొంతయున్
జింతల నూరడిల్లుడని
జెప్పవవంతుఁడు; స్వామి! షణ్ముఖా!

లేళ్ళ వేంకట రామారావు

చేవను దప్పినిండుఁజన
　　　　చిత్తజు నిల్వున నీరునై చనన్
జీవిత లాఘవమ్మెటులఁ
　　　　జేతుఁ జేతునీటులు హా రతీ
దేవి పొంగారిన్నివుల
　　　　దీనజనాంచిత పారిజాతమై
గాపురమంచు! పొక్కె బహు
　　　　భంగులఁదూరె, మయూర వాహనా!

మొంపితవంబుఁబెంపున న
　　　　మోఘతపంపు బలంబుచేతఁ బా
షండమతస్థుఁడై పతిని
　　　　జంపెను శంకరదేవుఁడే విధిన్
ఖండిత మానసంబున సు
　　　　బంధులు గొంతుపు, గొంతుఁడీల్గఁగన్
బందునుబోలు కాపురము
　　　　పాడయినంతఁ దలంచె నామెయున్

దిక్కులు చూచిచూచి తన
　　　　దిక్కు వసంతుని గాంచి కాంచి, యే
దిక్కును దోపకున్కిఁ దన
　　　　దిక్కగు శంకరదేవు మ్రొక్కి తా
మిక్కిలి దోషజాలముల
　　　　మీరుచుమాటి ప్రలాప మాటలం
జిక్కిన దాసకేష్ఫి తన
　　　　జీవితనాథునిఁగోరి మ్రొక్కుమన్!

ఆవేశమ్మొక బాణమై కవియలో
కారాధనాదేవునివ్
ఛావాధీనముఁ దప్పి దూషణపదో
వాక్జాలముం జేసితివ్
సేవాకృత్యములెల్ల మాని పలవిం
పన్ నాసువంచేలొకో!
రావే దైవమ! కావవేమనుచు ని
ర్వ్యాపార వారీణమై!

వచ్చిన నాథుఁ జేగితి వి
చారమునందిన లేవి వద్దునో!
విచ్చరకంటివేల్పా! సను
జింతలఁ గూరఁగఁ జేసితివి నా
పచ్చని కాపురమ్మునకుఁ
బల్మరుపీసులఁ దోడితివి నీ
కచ్చకుఁ గారణమ్మరయఁ
గల్గుట సాధ్యముకాదు శంకరా!

చిత్రాఁడేలు రాజ్యమును
జిందర మందరఁ జేసితివి! నీ
కత్తికి రెండువైపులును
గల్గెడి వాయిగలాఁడ వెంతయున్
ఒత్తడిబొమ్మనై వనము
బుట్టెడు బాధలఁ ద్రుంగఁజేసి నీ
సత్తిని జూపినాఁడవు వి
కాలమనంబునఁ జూడు శంకరా!

లోక్క వేంకట రామారావు

కాముఁడు లేనినాఁడు సుర
కామిను లెల్లరునేయె లోకముల్
ప్రేముకొనంగ నేగవలె?
వారల జీవితభ్రాంత మేవిధిన్
సామునఁ దీర్పఁ గావలె! వి
చారములేని సురాది లోకముల్
క్షేమముఁగాంచు టే క్రియ
సిద్ధికలుంగుటోపంగు శంకరా!

దివ్యమునెత్తు స్వామివి క
వీశులవాణికిఁ దోడునీడవై
సచ్చరితమ్ము వల్కెదవు!
సాదుతవమ్మగు వీదునై జమున్
మెచ్చఁగ లోకమెప్పుడు సు
మించిన భక్తిరసాల సాలమున్
నిచ్చలుపండి వాసమున
నిల్చి తరింపుమ స్వామి, శంకరా!

మనుఁడవు, దేవదేవుఁడవు!
కామితదాయిని పార్వతీసతిం
దనుపఁగ నీకొసంగి తన
ధర్మముఁగూర్చెడి భంగినిమ్ము నీ
కనికరదృష్టి సైతమును
గాంచి తలంచి మదీయనాథుఁడీ
హీనరివివట్టి కార్యమును
పూర్ణముకాఁగఁ జతింపఁజేసితా!

వీరుఁడు శాంతమూర్తి! విలు
విద్యకు నాదిగురుండవునై, నిరా
శారత జీవకోటికి సు
ఖమ్ముల పంటలనిచ్చువాఁడవై
మారుఁ డనంగుఁడన్వలుక
మన్ననలందినవాని కీవెటుల్
మారణకాండఁ గూర్చితివి!
మానసి మెట్టులనోర్చె శంకరా!

ఆదియు మధ్యలేదు తుద
యన్నను లేదు మహోంబుజుండవై
క్రోదిని బెంచునట్టి సుర
మోహిత లోకములెంచు కామునుం
జేడుగఁ జూచు నీ గుణముఁ
జెప్పఁగ నేరికి సాధ్యమయ్యె! నా
వేదన తీర్చినాథుని బ
విత్రుని జీవితుఁ జేయు! శంకరా!

ఎల్ల సురల్ ప్రకోపమున
నింద్రుని నాజ్ఞకులోనునై సుకో
త్ఫుల్లసరోజ నేత్రుఁడయి
తూలెను బాణము లెక్కిడన్ సుమా!
యొల్లనికార్య మెప్పుడు దు
రూహ్యము సేయఁడు వాడుభర్త. నీ
చల్లనిమాపులం బఱపి
చక్కన గూర్చుమ! తీర్చి శంకరా!

తొలకరి వానజల్లుల మృ
దుత్వపు హాయినిగొల్పు దల్పులుం
దొంతొలఁగాయు నీవవి
దూపుడు వంపులసొంపు గుల్కులుం
గలయఁగఁజేసి జీవతతి
గల్మష మంతముపేయఁ బావు ట
మ్మలి నెలకొల్పినాథవుఁడు
ముచ్చటఁ దీర్చును ప్రేమలోకమున్!

నీకొకవాదు కల్గినది
నేరని మారునిరూపుమాప గం
టీకటులై జనించె రస
జీవిత లోకములెల్లఁ బేర్కొనన్
ఏకరదగండ్లలేని తగు
నేలికవైన భవాద్భుతండకున్
సోకిన వాదు హాగ్ర్యపను
జూడుమ! నైజముఁ జిమ్మిరేపఁగన్!

ఈ ప్రథమాదిదేవియయి
యెన్నఁగ నెత్తిపయిన్ భరమ్మునై
క్షిప్రపుగంతియై బహుళ
కల్మషహారిణియై పెలంగు గం
గ-ప్రతిరాష్ట్ర రూపియయి
కాముని జంపుటోర్మిఁ జూపెరా!
నీప్రతిపత్తి కడ్డువడి
నిల్పట లేకయ చూచుచుండెనా?

ఔరా యెంతటి మోసమింతులని మో
　　　　హాస్త్రంబులంజిమ్మి హా
ఖ్యారామంబులఁ దిగ్గితిగ్గి టుంక
　　　　త్యంతాంత మందొక్క మేల్
కారంజేయఁగలేరు పూరుషులుం
　　　　గూర్కొన్న కీచ్చాటులం
చేరందీసిన వారి కెల్లరును. ఛీ
　　　　ఛీ కామమే ప్రస్ఫదా !

సామముఁ గార్చ్య నామది
　　　　సాధనలేదు. వినమ్ర భావముల్
ప్రేమఁగొనంగ నేరనిఁక.
　　　　రాముఁడ వైన నీవె! భాసుఁడున్
సోముఁడవైన నీవె! బహూః
　　　　శుద్ధ గుణాత్మకుఁడైన నీవె! నా
స్వామిని జీవితుం గొలిపి
　　　　పాకుమ! దైవమ! నీకు మ్రొక్కెదన్!

నిన్నొక యింటివానిగఁగ
　　　　నీనముసేయఁగ నెంచి మంచిగన్
అన్నులమిన్న పార్వతిని
　　　　నర్చన సేయఁగ నున్నరావిపైఁ
గన్ను మెఱప్ప చూచుటకుఁ
　　　　గాముఁడు నీవయి బాణమెక్కిడం
ఒప్పిన యోగ సిద్ధియగు.
　　　　వంచనకాదు మనంబు నెంచుమా !

లేళ్ళ వేంకట రామారావు

గంగను నెత్తిపై నిడితి
        పాపినికాఁగ పవిత్రవాణిగాఁ
బెంగటఁ బార్వతీ సతిని
        జేర్చువిధాన ననంగుఁ దోర్మిమైఁ
పొంగిన రేఖలొత్తుచు స
        పూర్వక భక్తి మెయిన్ గడంగ నీ
కొంగును నామెకొంగుముడిఁ
        గూర్పఁగ నెంచి, గడించె మృత్యువున్!

నీవ! వెలుంగు నీడవును,
        నీవ త్రిమూర్తి పదంబుఁ గూర్తువున్!
నీవ! యెఱుంగరాని బహు
        నిర్మలతత్త్వవుఁ గాంతిమాయయున్!
నీవ! సుధామయంబగు వి
        నీలకరంబగు నాకసమ్మునున్!
నీవును నీవ! భూమియు ఫ
        ణీంద్రుఁడవీవ! త్రినేత్ర శంకరా!

పాపను బుట్టుకల్ గనని
        స్వర్గము ధామమునై రహింపఁగన్!
దాపక మంత్రరాజమును
        దార్చిన సేవకు జీవమీవమై!
కావఁగఁ జూతువయ్య ననుఁ
        గల్పిత కష్ట సమూహమందపెన్
దీవగ నల్లివై వితివి!
        తీర్చుమ! తీర్చుమ! నాదు కష్టముల్!

నాధుని ప్రాణభిక్ష మిడి
　　　　నాకము శ్రీకముఁజేసి నేలుమా!
కాదననీదు పోకడను
　　　　గాంచిన దేవత లెల్లరున్ వృధా
వాదనసేసి భక్తికి ని
　　　　వాసపథంబున భృత్యులై కడున్
వేదన కల్గి యార్ద్రిత ని
　　　　వేదన మిత్తురు స్వామి! శంకరా!

నీవొక యగ్నిగోళమవు!
　　　　నీవొక నిత్యకలాధి నేతవున్
నీవొక రాగబంధమగు
　　　　నిత్యరసాంబుధి చంద్రబింబమున్
నీవొక సత్యతేజివి! య
　　　　నేక భరమ్ములకాది మూలమున్
భావనసేయ నన్నిటను,
　　　　భర్తవు, హర్తవు, కర్తవీవెగా!

వలపుల కూర్మి పెంపులను
　　　　భాసిలఁ జెయఁగరాని వాఁడవున్
కలుముల తల్లికిన్నె అపుఁ
　　　　గాంచఁగ రాని జయేచ్ఛమూర్తివున్
నిలువఁగ నిల్లువాకిలిని
　　　　నేరని భిక్షువుగాఁ దిరుఁగుటల్
కలిఁగిన నేస్తగాఁడవయి
　　　　కలిగిన వాఁడవు నీవ! శంకరా!

లేళ్ళ వేంకట రామారావు

భక్తికి దోహదంబిడిన
          భాగవతాంశలు నిన్నుగొల్తురో!
శక్తిమయాంకితమ్మయిన
          శంకరదేవ! నినున్ భజింతు నా
ముక్తికిఁ గారణంబయిన
          ముద్దుల నాథుని నాకుఁ గూర్చ నా
సక్తిని జీవునింగొలిపి
          సాకుమ! నన్ను పటొందు వానినిన్!

శివమూర్తీశ్వర! మీ శుభామహిమముల్
          వేవేలు, శ్రీదంబునై
భువనంబేలెడి మీకవే సుమము! మీ
          ప్రోక్తంబునై క్రాలు వే
ళ విశిష్టంబులసేవ్య పంచన రతాం
          శంబుల్! త్వదీయంబునై
శివమెత్తించెడి భావ మార్గమున కై
          సేతున్ సుధాలాపముల్!

తీరని యేడ్పు సవ్వడులఁ
          దీర్చిన కాటుకకంటి వారలన్
గోరున మీటివేయుచును,
          గోరిన నాథుని రాగబంధముల్
తోరఁగఁ బండిపల్లటిలఁ
          దూయఁగరాని మహతి భారమున్
భోరున మోముఁ బొత్తుము న
          భోమణిఁ గాంచుచు నాథునెంచుచున్

గుమగుమలాఁడు జీవితపు
　　　　గుంఫన పొంగులఁ దేలియాఁడు నీ
సుమధుర ప్రేమబంధమును
　　　　సోముని దివ్య విలాస సంపదల్
సమమహితాత్మ భావుఁడగు
　　　　సజ్జనుఁడైన వసంతు మిత్రమున్
గుములఁగ నేఁగితోఁ దెలియఁ
　　　　గోరెదఁ జెప్పుము! నాధ వేడెదన్!

లోకుల నెప్పుడైన నిటివి
　　　　లోకుల మాటలకీవు లోనువై
వాకొనరాని కష్టములఁ
　　　　బంతమొఁగిట్టి యనేక భంగులం
చేకొనితీవు కష్టములు,
　　　　చింతన సేయక మానసంబునన్
ఏకతకేఁగితో నిజము
　　　　నింపుగ బల్కుము! నాధ మ్రొక్కెదన్

నాధుఁడులేని కయ్యమున
　　　　నాటకమాఁడుదు రెంత వారలున్
మాధవుఁడైనకాని మఱి
　　　　మాన్యులు నైననుగాని దోషముల్
బోధలువేసి చెప్పఁగల
　　　　పోకడఁ జూపరు ముందుగన్ వృధా
సాధనవేసి కూలితివి!
　　　　శంకరదేవుని కంటి మంటలన్!

లేళ్ళ వేంకట రామారావు

ఏ వగపెల్లనేరని మ
హేంద్రుఁడు నిన్ను పణంబుగా నిడెం
గేవల దేవతానికర
కీర్తికి భంగమురాని చందమున్
నీవది మేలుగన్దలఁవి
నిశ్చలదృష్టిని బంచబాణముల్
మూపుకొనంగఁ జేసితివి,
ముమ్మొనకైదువుఁబోదుమీఁదకున్

నీ సహజానుకూలతకు
నేర్పు ఘటించిన పూవుటమ్ములన్
పసదనన్నలఁడునిది
యేగిరి వింతుల మానసంబులన్
ఏ సుదినంబు మందలమి
యెచ్చట కేగితివో! మనోహరా!
నా సుడివడ్డ దీనతకు
న్యాయముఁ గూర్పుమ! నీకు మ్రొక్కెదన్

తొడిగిన మావిమొగ్గవిలు
తోడ్పడ వేడ్కలు విమ్మితేఁచగన్
తొడిబడఁ గూర్చు వానికి య
ధోచిత నారిగఁగూర్చు తుమ్మెదల్
బడిబడి నాగవయ్యెఁ దమ
వంతులఁ జంతలు నిన్నుగాంచమిం
గతువశిఁ జెందుచున్ మిపుల
గాసిలుచున్నవి, మన్మనోహరా!

అంచు వెలుంగు నెత్తి పతి
　　　　నాశలుగానమి యిట్టుగా మదిం
బొంచిన యేడ్పు సప్పుడుం
　　　　బొక్కుచుం బల్మరు దుఃఖ మంద వి
న్పించెను పార్వతీ శివుల
　　　　పెండ్లి పిమ్మట నీదుభర్త జీ
వింపనటంచు నాకసము.
　　　　వీనుల విందుగ నిండు సేయుచున్.

కొమ్మకు మేలుజీవితపుం
　　　　గోర్కెలు పుట్టె, మనోవికాస సౌ
ఖ్యమ్ములు నిండియుండెం, దిన
　　　　కాయముం బ్రాణము రెండు నేకమై
నమ్మిన జీవితేశ్వరుండు
　　　　నల్గురు మధ్యకు రాంగలుంగుటల్
సమ్మదమొప్ప నామెకు వి
　　　　వారముపోయె, మయూరవాహనా!

జీవముమీంద నాశగాని
　　　　జీవిత ధర్మపుంగోర్కె లారిపోన్
గేవల మామధుప్రణయ
　　　　గేహిని యంబరవాఙ్మరంద ధా
రావృతరాగ మాలికల
　　　　నార్జనసేసి సుఖాల నా రతీ
దేవి శిలాకృతిన్దిగులు
　　　　తీరంగం వాల్చెం మయూరవాహనా!

అని విన్నవింపుడు నవ్వలి కథావిశేషంబు వెలింగింపుడని కుమారస్వామి నారద మునీంద్రుని నడిగిన పిమ్మట.

మృదుమధుర వచోల్లాసిత
బుధహృదయానంద దేవ! భూపజనానం
ద దమన నిక్షేప! వివిధ
పదార్థ వికసిత మహోపలభామహితాత్మా!

శ్రీకార్తికేయ! దివ్య శు
భాకారా! తారకాంత ఖండనబాహా!
శ్రీకర సింధుదయామయ!
రాకేందువదన! వినమ్ర రంజిత సదనా!



శ్రీ శ్రీనివాస పరబ్రహ్మణేనమః

# తపోవనము

## పంచమాశ్వాసము

-:0:-

శ్రీగిరి నిలయనివాసా!
రాగాంబుధి పూర్ణచంద్ర! రాజీవముఖా!
భోగీంద్ర సన్నుతాకృతి!
రాగసుధారస మనోజ్ఞ రంజితదేహా!

అవధరింపు మోదేవ! నీ యానమేర
భర్తకై తపస్సు నెఱపి భర్తఁబడసె
సదియ భాగ్యమంచుఁ బలికె నార్య మున్ను
తత్కథా విధానముఁ జెప్పెద వినుమోయి!

## పార్వతీదేవి శివుని గురించి తపస్సు సేయుట

మేలిమిమించు వన్నెగల
మేనునుగల్గి విశాల నేత్రముల్
వాలిన మోము పద్మమునఁ
జక్కవఁ గూర్చుచునుండఁగల్గి పూ
మాలలు చేతఁబట్టికొని
మానిని పార్వతితండ్రియానతిం
జాలఁగమెచ్చి వచ్చెఁదన
జన్మతరింపవరించి స్వామినిన్!

లేళ్ళ వేంకట రామారావు

వచ్చి తపస్సు చేయుటకుఁ
పర్ణకుటీర మొకండుఁ గూర్చఁగన్
నిచ్చలు దేవదేవుని వి
నీలవిహారిత నేత్రదృష్టి పై
మచ్చుపటల్ శరీరమునఁ
పోయుచు దీక్షఁ దపస్సు చేయుచున్
ఇచ్చమెయిన్ భజించుచు మ
హేశ్వరి దర్శనమబ్బఁ గోరుచున్!

అయ్యది గౌరియన్ శిఖర
మందలినిండుగఁ బర్ణశాలయై
ఎయ్యది కోరికొన్ననటు
నింతికి మెప్పుగఁజేరవై చుమం
జయ్యనఁ గూర్చువారునయి
చక్కన దిద్దుచుఁజూచువారునై
తొయ్యలిచుట్టు నెచ్చెలులు
తోడ్పడుచుందురు, మేలిమేలిగన్!

కోరినకోర్కెలుప్పతిపడఁ
గోమలదేహము సన్నగిల్లిపోన్
దీరనిదీక్షమైఁ దపముఁ
దీర్చె శిదేహమునై విశాల హృ
ద్వారము మోహమున్ శివుని
భర్తగఁ గోరివరించు వేడ్కన
ద్వారుహిమాద్రిరాజసుత
చాలఁగఁజేయుఁ దపంబు నెప్పుడున్!

శేష్య వేంకట రామారావు

ఓంకారోజ్వల మంత్రముం బలికి తై
హోత్రంపు మార్గాన మీ
నాంకాకార వినాశిక స్మరణ శా
గ్యానంద సమ్మోహనా
హంకారార్పితఁ దేజరిల్లి ముది శా
వాధీనమున్నిల్పుచున్
శంకాతంకము లేకఁజేయుఁదపమున్
శాంతమ్ము రేకెత్తఁగన్!

కమ్మనికేకి కంఠములఁ
గ్రాలుపసందువినోదశబ్దముల్
తెమ్మెర తెప్పలై బలికి
తిమ్మన జాతివి మేలుగొల్ప వే
గమ్మున నవ్వి చెట్లపయిఁ
గాయలు, పండ్లును జాలుగొన్నవై
నెమ్మదిఁగూరి యాశ్రమము
నీడలనాఁడుచుమందు చెప్పెదున్.

లేడులు జింకలెప్పుడు వి
లీనపుఁబొందును గూర్చి గుంపుగా
నాడుచుఁ నీలినీడల మ
హాతిసుఖమ్మున మేఁతమేయుచుం
గీడునులేకఁ దద్దిరి వి
కీర్ణలతాగృహసీమలందు బల్
వేడుకమైపలుంగులిడి
వింతలు గొల్పఁగ దూకుచుండెడిన్!

జంటలు జంటలు గ్గలిసి
చక్కని పీటికొలంకుఁ బద్మముల్
తుంటులు, తుంట్లుగా నమిలి
తోయజమిత్రుని రాకకై సదా
మింటనుజూచు మన్మివుల
మేసులు నీటను దేల్చియుంచుచుం
గంటిమఱుంగుఁ గాఁక నొడి
కమ్మగ నేస్తులునాఁడు మందెడిన్!

కమ్మని తేనెపట్టులను
గాడిడిఁ దేనెలు దొప్పలందు ని
త్యమ్మునుబట్టి జీవితపు
టాశలు పెంచెడి భిల్లకామినుల్
అమ్మహనమ్మహాగిరిని
న్నాశ్రమ భక్తుల కిచ్చమై నివే
దమ్మొనరించుచుం దనిపి
తన్నెదరెంతటి పుణ్యమూర్తులో!

పన్నిన యోగదృష్టిని న
వాంతరమందుగు మేలిమేలిగా
పన్నిట లేమిలేక మన
పంతయు దర్శనశక్తి సంపదల్
ఎన్నుచుఁ గొంతకాలము స
హించిన బాధలు నమ్ముకొనుగుఁ దా
నెన్నినదాటలో విజయ
మెందుచు బాంతపన్ను పేయుదున్!

అంత మఱొండుకాలమున
కచ్చట కొక్క మహాను భావుఁడ
త్యంతముఁ జేరవచ్చి తన
యాగమ కార్యములెల్లఁ దెల్పుచుం
గుంతలవేణి పార్వతిని
గూర్చి వచించి తపంబు మానుమా!
వింతన సేయుమా! యనుచుఁ
జెప్పిన నెచ్చెలిపిందు లిట్లనున్.

చెంతననున్న చెచ్చెలులు
తగ్గున వానిమొగంబుఁగాంచి నీ
వింతగు మాటలేలఁ దగు
విద్యలు నేర్చిన పండితాగ్రణీ!
కొంతకుఁ గొంతనారసి వి
గూఢమెఱింగి వచింపుమోయి యా
ద్యంతము గుర్తెఱింగి పలు
కంతయు నర్థము నీకగున్ సుమా!

అనవుడు పండితాగ్రణి య
హంకృతిమాని యుమా మొగంబుఁ గాం
చి నయమువల్కె నిట్టులను
జిక్కిన దేహపుఁగాంతితో నుపా
సనము ధరించుటేల? నిను
శంకరుఁడేలు కొనంగరాఁడు నీ
పొనరుచు కార్యమొప్పగునె?
పూనకుమా యిటువంటి కార్యముల్.

అతఁడు శూలపాణియయి
హర్షము నీయని భూతనాథుఁడై
పాతకముల్ హరింపనగు
పట్టణవాసిగఁ బేరుఁబొందినం
త్రేతకలాధినాథుఁడగు
వీనిని భర్తగ నెట్టులోర్తువో!
పూతహిమాద్రిపుత్రి! తల
పోసి మనంబున నెంచి చూడుమా!

## శంకరుఁడు పార్వతీదేవికిఁ బ్రత్యక్షమగుట

అన విని గౌరినాఁ బలికి
యర్ధశరీరము వానికిత్తునో
వినయ వివేక బ్రాహ్మణుఁడ!
వియ్యము కావలెఁగాని తండ్రిచేఁ
బనివడికాళ్లకడ్గి తన
పట్టున నెత్తిని వైతునో! యనం
గనుగవ కంతరాయమును
గల్గ నతండు శివుండు గానయెన్!

వేడుకకల్గ గౌరికి న
వీనపు సిగ్గులు మొగ్గి తూఁగఁగన్
ఈడును జోడుఁగల్గి మది
నెంచిన నాథుఁడు నిట్ట నిల్చినం

బోడిమిఁజూపి కన్నులకుఁ
పొందుముఁగూర్చు, మహేశ! యీశ! నా
వాఁడవు నీవు! నాథ! యని
పట్టఁగరాని మనంబు నిట్లనున్!

వాలిన మానసంబున వి
చారముచేత మహోన్నతమ్ముగన్
పోలిన చర్యలన్నిటికి
మోజును దీపిని ప్రేమవాటికిం
దూలఁగఁజేసి నీకునయి
తొట్రుపడంగ నడంగితిన్ సుమా!
వాలును స్వామి! నీదయకుఁ
జాలిన ప్రేమముఁగూర్చి పేర్చితిన్!

తీపిరసాల మాధురిని
దివ్యపు లోకపుఁ జంద్రచంద్రికా
తాపముఁజాచి చేసితిని
తావక లీలల మూర్తిఁగాంచితి
దీపము ధూపముం గలుఁగఁ
దేరితిఁ గూరితి భక్తలోకముల్
ఏపనిగాని నీపను ల
వేకముఁ గూర్చి భజించి విల్చితిన్!

లేళ్ళ వేంకట రామారావు

రాగమయంబు నందలి
        రంజిలుదేహపు నూత్న కాంతులం
ద్యాగముసేసి నీ కొసఁగ
        యాచన సేయుచునుంటినో ప్రభూ!
దాగుడు మూఁతకారిది సు
        ధామయమౌ యనురాగబంధ ముం
దూఁగిన యౌవనంపుసిరి
        దోచుకొనంగి మనంబుఁ గూర్పుమా!

రవ్వలు రాల్చు నా మనసు
        రాజ్యము నేలుటగాదు ప్రీతి, నా
మవ్వపుఁగోర్కె పావురము
        మంచిగ నీ పెనుపుం బెళింగి నీ
సవ్వడిలోఁ "గుహూ కుహూలు,
        సాధనచేసి రహించి నేర్వఁగన్
జివ్వన నిల్పవేడెదను
        జెంగట గూర్పఁగఁ బ్రేమగొల్పఁగన్!

రవ్వలు రాల్చు నా మనసు
        రాజ్యము నేలుటగాదు ప్రీతి, నా
మవ్వపుఁగోర్కె పావురము
        మంచిగ నీ ప్రణయాంక పీఠిపై
జవ్వముఁ గూర్ప నెంచినది
        సాహసలీలల దానిఁబెంచి నీ
పువ్వుల పాన్పుపై నిలువఁ
        బొందును గూర్పుమ! నీకు మ్రొక్కెదన్.

— లేళ్ళ వేంకట రామారావు —

రెప్పన దీక్షతాపమున
        రేలుబవళ్లను బద్ధబన్నముల్
అచ్చము మాపిపొద్గనుల
        కద్భుత దర్శనమిచ్చితీవు నా
మెచ్చిన మార్గమధ్యమున
        మేలును జేసితి ప్రేమఁ గూర్చితిన్
సచ్చరితాత్మవైన నిను
        నమ్మితిఁ జేతును మన్మనోహరా!

నాకయి నేను జేసిన పు
        నఃజననాదిక మెంచిచూడఁగా
నీ కయిదండ భాగ్యమున
        నిర్మల నాట్యపు రాజహంసనై
నాకనదీ ప్రవాహ గమ
        నమ్ము నెఱింగిన మూర్తినై, సురా
లోకపు రామచిల్కనయి
        లోఁగితి, దక్కితిఁ, గైకొనంగదే!

తనువును నిల్పుధాతువు ప
        దార్థమునై నిజరూప మీయఁగా
వెనుపున నద్రిరాజు తన
        పెన్నెఱి చేతులవెత్తి పెంచఁగా
విసుకడఁ జేరి చేసితిని
        పెద్దతపంబు సహించి నీకునై
కనులను నీరుకార వడి
        కంబునఁ జేతులుచాచి మ్రొక్కితిన్.

రేళ్ళ వేంకట రామారావు

నా నవరాగ పంక్తులను
　　　　నాట్యము సేయుచు మిట్టి మీనునై
కానఁగరాని కష్టముల
　　　　కల్మషపంకముఁ జేరియాఁడు నా
ప్రాణము రెచ్చిపోన్ హృదయ
　　　　పంజరకీరమువై మథింపుమా!
తేనెలు సోనలై గురియఁ
　　　　దీర్చెదఁ దేర్చెదనాదు ప్రేముడిన్.

రాగరసమ్ము లొప్పఁగ వి
　　　　రాజిలు కోమలదేహ కోకిలా
రాగపు భావగీత మక
　　　　రందతరంగములైన వాహినుల్
సాగిన భూములందు వ్యవ
　　　　సాయముఁజేసి గడింపుమా నసున్
మాగిన పండువోలెఁగడు
　　　　తుంపిగఁజెంచిన నీరుతోటలన్!

తెంపరలాడుచున్నది మ
　　　　దీయ రసజ్ఞతమూర్తిఁగొన్న నా
పెంపుడు రాజహంసము న
　　　　వీనపుఁబెండ్లి కుమారకుండ! నీ
సొంపును నింపుసేయుచు వ
　　　　చోరసికత్వపుఁదీయ తేనియల్
నింపుచు నీకుగా నటన
　　　　నేర్వఁగ నున్నది, మన్మనోహరా!

లేళ్ళ వేంకట రామారావు

నమ్మికఁగొన్న నామనసు
నాటెముఁ దవ్వవి మల్లెపందిరై
రెమ్మకు రెమ్మకుంగదిసి
రెచ్చినవేడ్క జనింతు మల్లియల్
కమ్మన గూర్చుచున్నవి సు
ఖంపుమవాపన లెల్లఁగ్రమ్మఁగన్
రమ్మము నాప్రియా! కలవ
రమ్మవఁజేరుమ నన్నుఁ గూడఁగన్!

మామక దివ్యరాగమయ
మందిర మేలఁగనున్న నీమదిన్
క్షేమముఁ గూర్ప వచ్చినది
చింతలు దీర వచోపరంపరల్
గోమునఁ బల్కనున్న యది,
కోర్కులు నింపననుంగుఁ జిల్కయున్
గాముని వాహనమ్మగు, సు
ఖమ్మునఁ గావుమ దాని మెచ్చుచున్

ప్రేమను దూలనాడకుమ!
ప్రేయసిప్రేమికుఁ డున్నవాఁడు సం
క్షేమము గల్గు లోకములు,
క్రమగతిం బరిపక్వ దీక్షలం
సామముఁగల్గి నిల్చెదరు
సత్ఫలమంది వినాశమార్గమున్
నామరులై యడంగరు, సు
షుప్తికి లొంగరు వారలుం బ్రభూ!

రవములనెల్లఁబోనడవి
రాగమయంబవ సృష్టిఁ జేయఁగన్
మసలెడి జీవకోటికి స
మంబగు సిద్ధి జనింపదోయి! నీ
పాసఁగిన చెయ్యిమెప్పటికిఁ
బొందుసులాభముఁ గూర్చ దెప్పుడున్
దెసలనునిగ్గుఁదేరివి వి
ధింపుమ! సృష్టిని మేళవింపఁగన్!

రాజిత లోకమెప్ప తను
రాగమయంబవ వృద్ధిఁగాంచఁగన్
మోజునుజూపి కేవలము
ముగ్ధమనోహర భావరాజి కిం
దేజముఁగూర్చి కారణపు
దేవుఁడవై విరజిమ్ముమా! సుధా
భాజనమైన కోర్కులను
బాముకొనంగ వనేక రీతులన్.

విసివిన నీదుజీవమును
వీణియ మీటుదునా! రసార్ద్రిమై
మసలుచునున్న నాహృదయ
మార్దవ మెక్కడ నిన్ను వేడుకం
గసరుదునా! సమీకృతము
కాఁగ విధేయతఁజూపు దార్ఢ్యమున్
ముసరఁగఁ గూర్తునా! మురిప
ముంగొలుపంగ వవింపు శంకరా!

వలపులకూవినేను, బహు
　　　　వాంఛలఁ గ్రుమ్మరిలంగఁజేయు పం
కలితపు దివ్యరాశినయి
　　　　కామ్యము లిత్తును గోర్కెలీనఁగన్!
బొలసిన సత్యరాశివగు
　　　　పూర్ణిమ బింబమ వీవు! జంటఁగన్
మెలఁగిన వైభవోన్నతులు
　　　　మేదిని గూడు! నభంబు పాయఁగన్!

అడిగిన కోర్కెలిచ్చెడి ద
　　　　యామయ సృష్టివి! యెల్లలోకముల్
తడవిన సౌఖ్యరాశికి సు
　　　　ధారస వృష్టివి! మేలి నీడలన్
నిడివిగఁ గూర్చి సాకెడి వి
　　　　నిర్మలదృష్టివి! లోప లేశముల్
పొడమని రాజ్యమేలు రస
　　　　మూర్తివి! నాదువిభుండ వీవెగా!

అంచలి పద్యపంక్తులకు
　　　　నర్థముఁ జిమ్మి పదంతి పల్కఁగన్
ముందలి చూపుకై పునకు
　　　　ముమ్మొన వాలుధరించు దేవుఁడా
సందము సెంది పార్వతికి
　　　　నాథునిగా మనమందువెంచి పా
నందముతో గ్రహించె నయ
　　　　నమ్ములు చెమ్మగిలంగ, భార్యగన్.

లేళ్ళ వేంకట రామారావు

అనుటయు నటు మీఁదటి కథాక్రమం బెట్టులనిన—

శ్రీదేవసేన వల్లీ
ప్రాధాన్యభరిత సరాగభావమనోజ్ఞా!
దేదీప్యమాన సదనా!
వేదోద్భవ దేవదేవ వేదిత మూర్తీ!

యాదోరాశిగభీర! ర
సాధారకభాంగమూర్తి! సాంగోపాంగా
సాధారణ విజ్ఞానమయ
వాదాలాపన సురేశ! భావాతీతా!



శ్రీ హరిహర నాథాయనమః

# తపోవనము

## షష్ఠాశ్వాసము

-:0:-

శ్రీ వేలాయుధధారి, ష
రావేశోద్భవ సుఖాంతరాకారకృతీ!
భావాతీత మనోహర!
కేవలతారక విదార కృతకృత్యాంకా!

వీనుమిగిలిన పెండిలి పీటమీఁద
సంతరించిన కథకు రసంబు వొడమ
విన్నవించెద వినుమోయి విన్నవాఁడ!
అలుసుగ లొక్కటియకాఁగ మేలుకలుఁగు!

**శంకరుఁడు ఋషి మండలమును హిమాచలరాజును దర్శింపుమని సెప్పుట :—**

వంచసలేని మోదమును
పార్వతి కప్పనసేసి హర్షముం
బంచిన మానసంబున క
థంబును బల్కె మహర్షి మండలం

రేఖ: వేరకట రామారావు

బెంచఁగ వారు రాగఁదన
            పిల్చిన కారణమంతయుం బ్రబో
ధించిన వారు నేగిరి సు
            ధీరు హిమాచలరాజుఁ జూడఁగన్!

ఆనాఁడప్పురమంతయున్ వివిధ సాం
            ద్రాందోళికాలంకృతిన్
నానావాద్య సుమంగళా కృతుల వి
            న్నాణంబు మార్మ్రోఁగఁగన్
భూనాథుల్ బహుదేశనాయకులు, వి
            ప్రోత్తాళి వేంచేయుడున్
సూనామ్రుంబలె నద్రిరాజు ఋషులన్
            స్తోత్రమ్ము గావింపఁగా!

దేవమహర్షి మండలము
            దీప్తినిగాంచి హిమాచలుండు సం
భావనసేయు పొంటెఁదగు
            పాద్యము నర్ఘ్యము వారికిఁకొసం
జేసియు లావుఁజూపి తన
            శీర్షమువంచి నమస్కరించియూఁ
దేవమహర్షి బృందము హృ
            దిం దలపోసి ద్రవించి రెంతయున్!

మిక్కిలి హర్షచిత్తమున
మేలుగ నెంచిన కార్యభారముం
జక్కనఁగూర్ప వచ్చితిమి
చల్వలకొండవజీరుఁడా' మదిన్
నిక్కముసేయు కూఁతునకు
నిండుమనంబునఁ బెండ్లిసేయఁగన్
జొక్కపుఁబట్టి పార్వతిని
శూలినకీయ ననుగ్రహింపుమా!

అనవుడు నమ్మహీధరుఁడ
నంత మహోన్నతహాసభాసితా
ననుఁడయి యోషధీపురము
నాడు కుమారికిఁ బెండ్లిసేతునా
ఘనుఁడగు దేవదేవునకుఁ
గాకులఁ గద్దెడి భాగ్యమబ్బె నం
చు, నుడివి మోదమందె, ముని
జోదులు నాల్గవనాఁడు పెండ్లనన్.

కోమల మార్గమెంచి ఋషి
కోవిద మూర్తులు స్వామిఁజేరి సం
క్షేమము కాగ నెంచి తమ
చేసినచొప్పు నెఱుంగఁబల్కినం
గామువినాశకుండు మదిఁ
గాంతుల నీనుచు వారికిచ్చె మేల్
ప్రామిన దీవనల్గొపిదప
వారును నేగిరి మింటి మార్గమున్!

## శ్రీ కుమారస్వామి జననము - అందలి వేడుకలు

శ్రీలను జిందుమన్ నగరి
వింతలు దీరెనటంచు దేవతా
పాలురు వేదపారములఁ
ప్రార్థనసేయుచుఁ గుప్పిగంతులం
గోలల నాట్యమాడుచు ద
కూలపపూర్వక పుష్పగంధముల్
వాలఁగిఁబంచె నీజనని
శైశవమంతు, మయూరవాహనా!

గారిలి ఎడ్డమైన నినుఁ గన్నులఁ
గాంచుచుఁ బార్వతీశివుల్
మోదలఁబూని దీవవల
ముంపునఁ బెంచిరి దేవతల్ జన
మ్మాదుకొనంగఁ దారకుని
సంతము సేయఁగ నీదు శౌర్యమున్
గాదుల నింపనాజ్ఞలిడి
గాచిరి నిన్ను మయూరవాహనా!

చక్కని నీటితుంపురులు
చల్లనిగాలి మయంబునందుఁ బెం
పెక్కఁగఁజేసి నల్లడల
నీనెడినీలపు మేఘమాలికల్

వెక్కొనఁ గార్మిసేసి తన
నిర్భవపోటు కుళంబుఁ దేరఁగా
మ్రొక్కెను నీకహో! వరుణ
మూర్తి ద్రవించి మయూరవాహనా!

మల్లెలు మొల్లలెప్పుడు స
మంబునఁ గమ్మని వాసనల్ మహో
పల్లరులం బెనంగొనఁగ
వంచనలేని గులాబి నిల్వనన్
ముళ్లనుదాటి పైకెగసి
ముచ్చటఁజూపుము నీకునై విరా
జిల్లుచు నుండెనయ్య! విక
సించి కుమార! మయూరవాహనా!

చెంగలువల్ మరందధుని
శిదువు నీకొసగం బ్రభాత వి
ద్యాంగనలై పదేపది ర
సాత్మక జీవిత గర్వలక్ష్య స
ర్వాంగమ్మునాళభాసిత హృ
దంతరసుందరులై వెలుంగుచున్
ముంగిటఁ దెచ్చియిచ్చిరి స
పూర్వకభక్తి! మయూరవాహనా!

శేష్య వేంకట రామారావు

వేలుపు బృందముల్ గొలువ
విశ్వము మెచ్చ యదార్థసిద్ధికై
వాలఁగ నిన్ను వేడుకల
సన్నుతిఁజేయుచునుండ శాంకరీ
చేలముఁబట్టి బాల్యమునఁ
జిందులు ద్రొక్కుచు మాతృమూర్తికిం
జాలఁగ ముద్దులిచ్చి బహు
సమ్మతిఁ గూర్చితివయ్య! సత్కృతీ!

అమ్మలగన్నయమ్మ ముగు
రమ్మల మూలపుటమ్మ నీకు స
త్యమ్మను సొమ్ముగా నొసఁగి
తాత్త్వికదృష్టిని బెంచుచుండ లో
కమ్మున కంకితమ్మునయి
కమ్మని సాంత్వముఁబంచి యిచ్చుచున్
సమ్మదలీల భక్తులను
సాకుచునుంటివి! స్వామి! సత్కృతీ!

వేలుపుదండు భర్తగ స
వీనపుఁగర్తగ దేవలోకముం
పాలనసేయ, నింద్రుఁడు ప
దాపతియై నిను నోలగమ్ము నం
జాలఁగమెచ్చి కాన్కల నొ
సంగి రహించెను, పూలవర్షముల్
నేలను నింగి నొక్కటయి
నింపెను స్వామి! మయూరవాహనా!

లేళ్ళ వేంకట రామారావు

మీటిన వాణివేగమున
　　　　మేదినిపైఁబడె వర్షధార అ
ప్పాట నమోఘశక్తిని వ
　　　　సుంధర మేల్కొని జీవరాశికిన్
మేటిఫలానురక్తిఁగుసు
　　　　మింపఁగఁజేసి యొసంగె, సస్యముల్
నాఁటి త్వదీయ దర్శనపు
　　　　నాయికమందు, మయూరవాహనా!

పూర్ణిమనాఁటి భోగములఁ
　　　　బొంపిరి పోవుచుఁ జంద్రుఁ డబ్బమున్
అర్ణవ ముబ్బిపొంగఁగ మ
　　　　హోర్మితతోనవకాంతి పంక్తులన్
జీర్ణము కాకముందె తన
　　　　శీతలవాయుపోజ్ఞచిత్తముం
బూర్ణము నీకొసంగె విను
　　　　మోయి కుమార! మయూరవాహనా!

కదలుచు మెల్లమెల్లఁగ సు
　　　　ఖంపుటుయేలలనూచు మాఱ్కొపె
న్పొదలను జిక్కి కమ్మని త
　　　　పోవన భూముల మేలివాపనల్
చెదరక వెంటవెంటఁగొని
　　　　వెంగలుఁజేర్చి బహూకరించె నీ
హృదయము మెచ్చవాయువు, స
　　　　హేతుకభక్తి! మయూరవాహనా.

లేళ్ళ వేంకట రామారావు

ఆయతమై రచింపఁబడె
　　హాసవికాసరసోత్కళిక భా
షాయుత తావకీనజన
　　నాశ్రిత కల్పకమంబితోరు భా
గ్యాయితపూర్ణ దివ్య పద
　　కంజసమూక్తము, కాళిదాస భో
ధాయుతమైనకావి షణ
　　దానమఁపేయి, మయూరవాహనా!

## శృతి ఫలము

ఈచరితమ్ము వ్రాసిన యతండుఁ బఠించినఁ గోరుచుల్ సదా
యాచరణ సేయుచుండువారికి నర్థముఁ జెప్పిన వారినందరిన్
గాచునుగాత మర్థమును గామ్యము లిచ్చియనేకలీలలం
బ్రోచును షణ్ముఖుండు, వహెూఘఫలంబులనొయ్యి రున్నతిన్.

పనివడి దీని భక్తియుతులందఱ వ్రాతలపు మ్రుత్యువుల్ వీఁగిపోన్
వెనువెంట జిత్తగాంతికిఁ దపించెడి వారలు, భోగలాలసుల్
వినుకలిసేసి వేద్యతముచింతనునోపుచుదార్ఢ్యతా విధిం
దొనకని జేవఁగూర్చి తనుతోషము నొప్పి ధరించు నిన్నియున్!

అని మహానందంబున నారదమహర్షి కుమారస్వామికి విన్నవించెను.

శ్రీ కార్తికేయదేవా !
పాకారమనోజ్ఞ భావ ! సాధూత్తమ ర
క్షాకార! సుధీరా ! వీ
రా! కరుణామయ నిధాన ! రాకేందుముఖా !

భావనోద్భవాకార ! శుభామహేంద్ర
సుగుణకాంతిప్రియా ! సురస్తోత్ర వైభ
వోన్నతకృతసైన్యాధిపా! ప్రోన్నతగుణ
కల్పితామర వీర సుఖైకదేవ!

## గద్యము

ఇయ్యది శ్రీ హరిహర నిత్య సేవావిభాసి, భక్తజన కల్పతరుపాలిత
హృదయోల్లాసి, సరస్వతీదేవీ సకలకలా నిరంతరోపాసన
శ్రీలసద్విలాసి, భావపురినివాసి, లేళ్ళ దుర్గాంబ రామకృష్ణయా
జ్యేష్ఠ తనూజాతుఁడు వేంకట రామారాయకవి
ప్రణీతమైన శ్రీ మదాంధ్ర తపోవన
నామాంతరమను
శ్రీ కుమార సంభవము

—:0:—

లేళ్ళ వేంకట రామారావు

తపోవనము పద్యకావ్యము



గ్రంథకర్త

ప్రతులకు :
'కవిమిత్ర' 'కవితా విశారద' 'కవివతంస'
**లేళ్ళ వేంకట రామారావు**
భీమావారివీధి
బాపట్ల - 522 101

&

కె. యస్. టి. శాయి
కన్వీనర్
'సహృదయ సాహితి'
విజయలక్ష్మీపురం
బాపట్ల - 522 101

శ్రీ సాయిరాం ప్రింటర్స్, బాపట్ల ఫోన్ 4521, 4594